మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 219 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 9-11-2026 పేజీలు 15 వేల 5/-

ప్రభుత్వ ఏర్పాటులో సందిగ్ధం..

ఇజ్రాయెల్‌లో పతాకస్థాయికి ఉత్కంఠ!



న్యూఢిల్లీ, నవంబర్ 8 : మీడియా టుడే
ఇటీవలి ఇజ్రాయెల్ ఎన్నికల్లో ఏ పార్టీకీ సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటు సందిగ్ధంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రధాని నెతన్యాహు వ్యతిరేక కూటమికి నేతృత్వం వహిస్తున్న మరో కీలక నేత గడీ ఐసెన్‌కోట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అధ్యక్షుడు ఐసాక్ హెర్జోగ్ ఆహ్వానం పలికారు. ఈ దిశగా ఆయనకు 28 రోజుల సమయం ఇచ్చారు. 120 మంది సభ్యులు ఉన్న ఇజ్రాయెల్ పార్లమెంటులో (క్నెసెట్) ప్రభుత్వ ఏర్పాటుకు 61 మంది మద్దతు తప్పనిసరి. ఐసెన్‌కోట్‌కు మద్దతుగా అధ్యక్షుడికి 67 మంది చట్టసభ సభ్యులు లేఖలు రాశారు. కానీ ప్రభుత్వ ఏర్పాటు అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. మద్దతు ప్రకటించడం, ఐసెన్‌కోట్ సారథ్యంలోని ప్రభుత్వంలో కొనసాగడం ఒకటి కాదని వ్యాఖ్యానిస్తున్నారు. ఐసెన్‌కోట్ సారథ్యంలోని నెతన్యాహు వ్యతిరేక కూటమికి 48 మంది సభ్యుల బలం ఉంది. ఇందులో ఆయన సొంత పార్టీ యషర్‌కు 21 మంది చట్టసభ సభ్యులు ఉన్నారు. టూగెదర్ పార్టీ బలం 12. డెమోక్రాట్లకు 8 మంది, ఇజ్రాయెల్ బెయిటినూ పార్టీకి ఏడుగురి బలం ఉంది. రెండు అరబ్ పార్టీలకున్న 19 మంది సభ్యుల బలాన్నీ కలుపుకుంటే కూటమి సంఖ్య 67కు చేరుతుంది. అయితే, నెతన్యాహుపై వ్యతిరేకత



మినహా ఈ పార్టీలను కలిపి ఉంచే మరో అంశం లేనేలేదని అక్కడి పరిశీలకులు కామెంట్ చేస్తున్నారు.

మిగతా 8లో...

ఎన్నికల్లో ఓడినా, ప్రజల మనసులను గెలుచుకున్నాం

వైఎస్ జగన్



అమరావతి,నవంబర్ 8 :మీడియా టుడే
ఇటీవల జరిగిన మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తమ పార్టీ ఓడినా , ప్రజల మనసులను గెలుచుకుందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ మాదిరిగానే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌లో చంద్రబాబు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పలు జిల్లాల్లో అడ్డగోలుగా ఫలితాలను తారుమారుచేస్తు ప్రజాస్వామ్యాన్ని పదేపదే ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. అందుకే గెలిచి, నైతికంగా ఓడిపోయారు. తాము ఓడినా, ప్రజల మనసులను గెలుచుకున్నామని వెల్లడించారు. అధికార బలంతో ఎన్నికలను గెలవొచ్చని, కానీ ప్రజల విశ్వాసాన్ని గెలవలేరని, ప్రజాస్వామ్యాన్ని అణచివేయొచ్చు, కానీ ప్రజల ఆకాంక్షలను అణచివేయలేరని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని దాడులు జరిగినా, ఎన్ని నిర్బంధాలు విధించినా వెనుకడుగు వేయకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నాయకులు, కార్యకర్తలు, మహిళలు కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో తమ పోరాటాలు మరింత దృఢంగా కొనసాగుతాయని వివరించారు. అన్ని వర్గాల ప్రజలు, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా అచంచల విశ్వాసంతో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తామని జగన్ స్పష్టం చేశారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే

నా లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 8: మీడియా టుడే
'ఆడబిడ్డలతో నా పుట్టినరోజును జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. మీ ఆశీర్వాదమే నా బలం. నాకు ఏ కోరికలు లేవు. గొప్ప పదవుల కోసం ఆశించట్లేదు.. నా జీవిత లక్ష్యం ఒక్కటే.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం. అందుకు నా సర్వశక్తులు ధారపోస్తాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పుట్టినరోజు సందర్భంగా మహిళా స్వయం సహాయక బృందాలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

మిగతా 8లో...

అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ

ఇందిరమ్మ ఇళ్లు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, నవంబర్ 8: జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై కీలక వివరాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తోందని చెప్పారు. గ్రామస్థాయి నాయకుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వివరించారు. ఇప్పటివరకు 2.25 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తికాగా, మరో 1.75 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం ప్రతి లబ్ధిదారుడికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని నేరుగా, పారదర్శకంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిధులను విడుదల చేస్తున్నామని, లబ్ధిదారులు నిర్మాణ పనులు ఎంత వేగంగా పూర్తి చేస్తే అంతే వేగంగా నిధులు అందుతాయని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని.. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతిల్లు కల్పించే వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. పేద కుటుంబాలకు మరింత భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ఈ పథకం ఉద్దేశమని చెప్పారు. అలాగే రాష్ట్రంలో 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తోందని వివరించారు. కులం, మతం, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.



హైదరాబాద్‌లో సైబర్ మోసం

గంటలోనే రూ.7.9 కోట్లు మాయం




హైదరాబాద్,నవంబర్ 8 :మీడియా టుడే
నగరంలో భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ) కీర్తనా ఫిన్‌సర్వ్ లిమిటెడ్ బ్యాంకు ఖాతాను కేటుగాళ్లు కొల్లగొట్టారు. కేవలం గంట వ్యవధిలోనే సుమారు రూ.7.9 కోట్లను స్వాహా చేశారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులోని ఆ సంస్థ కార్పొరేట్ ఖాతాను లక్ష్యంగా చేసుకున్న నేరగాళ్లు.. మొత్తం 39 అనధికార లావాదేవీల ద్వారా నగదును దోచుకున్నారు. నవంబర్ 6న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య ఈ లావాదేవీలు జరిగినట్లు సంస్థ ప్రతినిధులు గుర్తించారు. కీర్తనా ఫిన్‌సర్వ్ లిమిటెడ్ ప్రతినిధి చాగంటి వరప్రసాద్ (45) ఫిర్యాదు ఆధారంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) పోలీసులు కేసు నమోదు చేశారు. ఖాతా లావాదేవీల ఆధారంగా సైబర్ సెక్యూరిటీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, నానక్‌రామ్‌గూడలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కేంద్రంగా కీర్తనా ఫిన్‌సర్వ్ లిమిటెడ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ ఘటనతో సంస్థ యాజమాన్యం, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతోంది.

అఖిలేశ్ క్షమాపణ చెప్పాకే

అయోధ్యకు రావాలి

సీఎం యోగి ఆదిత్యనాథ్

అయోధ్య,నవంబర్ 8 :మీడియా టుడే
అయోధ్య రాములోరిని దర్శించుకోవాలనుకున్న సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ముందుగా రామభక్తులు, సాధువులకు క్షమాపణ చెప్పాలని ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ డిమాండ్ చేశారు. గతంలో రామజన్మభూమి ఉద్యమ సమయంలో కరసేవకులపై కాల్పులు జరిపించిన చరిత్రను గుర్తుచేస్తూ.. సదరు చర్యలకు పశ్చాత్తాపం వ్యక్తం చేశాకే ఆలయంలోకి ప్రవేశించాలని 'ఆజ్‌తక్ పంచాయత్' కార్యక్రమం సందర్భంగా వ్యాఖ్యానించారు. కాగా.. అఖిలేశ్ యాదవ్, ఆయన భార్య డింపుల్ యాదవ్ ఈ ఏడాది డిసెంబర్ 12న అయోధ్య రామమందిరం సహా హనుమాన్‌గఢీ ఆలయాన్ని సందర్శించనున్నట్లు సమాజ్‌వాదీ పార్టీ ఇటీవల ప్రకటించింది. ఈ నేపథ్యంలో యోగి స్పందిస్తూ.. నాడు అయోధ్యను నిర్లక్ష్యం చేసి, రామభక్తులను అవమానించిన వారు.. ఇప్పుడు అక్కడికి వెళ్లాలనుకుంటే ముందుగా భక్తులకు, సాధువులకు క్షమాపణ చెప్పి తీరాల్సింద నన్నారు. ఇటీవల అయోధ్యలో జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో అఖిలేశ్ పాల్గొన్న తీరుపైనా పరోక్షంగా విమర్శలు గుప్పించారు యోగి. కథా ప్రవచన కార్యక్రమాల్లో పాటించాల్సిన కనీస గౌరవ, మర్యాదలు కూడా కొందరు నేతలకు తెలియట్లేదని వ్యాఖ్యానించారు. రాముడి ఉనికినే న్యాయస్థానాల్లో ప్రశ్నించిన వారు..



మిగతా 8లో...

2029లో బీజేపీ ఓటమి ఖాయం

అభిజీత్ దీప్కే జోస్యం



న్యూఢిల్లీ, నవంబర్ 8 :మీడియా టుడే
2029 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ఓడిపోవడం ఖాయమని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రభుత్వ మార్పు కోసం ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్), సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కేరళలోని కొచ్చిలో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను నియంత్రించేందుకు యత్నిస్తోందని ఈ సందర్భంగా ఆరోపించారు దీప్కే. తొలుత ప్రజలు ఏం తినాలి, ఎవరిని ప్రేమించాలి, ఎవరిని పెళ్లి చేసుకోవాలి అనే విషయాల్లో జోక్యం చేసుకున్నారని.. ఇప్పుడు ఎవరికి ఓటు వేయాలనే దానిపై నియంత్రణకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకే 'సర్'ను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. జాతీయ జెండాను ఎగురవేసినందుకు.. తనను, తన సహచరులను జైలుకు పంపారన్న దీప్కే.. స్వేచ్ఛగా ప్రశ్నించే యువతను ప్రభుత్వం అణచివేస్తోందన్నారు.

మిగతా 8లో...

క్రాకర్స్ షాపులోకి

దూసుకెళ్లిన రాకెట్

భారీగా ఎగిసిపడ్డ మంటలు.. వీడియో



హైదరాబాద్,నవంబర్ 8 :మీడియా టుడే
దీపావళి సందర్భంగా క్రాకర్స్ కాల్చేటపుడు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుంటారని తెలిసిందే. అయితే పటాకాయలు కాల్చేటపుడు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు జరుగుతుంటాయి. సికింద్రాబాద్ పరిధిలో దీపావళి సంబురాలు భారీ అగ్ని ప్రమాదానికి కారణమయ్యాయి. సికింద్రాబాద్ పరిధిలోని సీతాఫల్ మండిలో దీపావళికి అంటించిన ఓ రాకెట్ బాణసంచా దుకాణంలోకి దూసుకెళ్లింది. దీంతో ఒక్కసారిగా షాపులోని క్రాకర్స్ అన్నీ పేలి, మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. మంటలు రావడంతో జనాలు, వాహనాలు భయంతో పరుగులు పెట్టారు. సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాదంలో జరిగిన నష్టానికి సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.

పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు -ఖమ్మం రూరల్ మండలం లో మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్ళని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం దీపావళి పండుగ సందర్భంగా మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ఆడబిడ్డల ఇళ్లలో దీపావళి పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గూడెం, ప్రతి తండా, ప్రతి గ్రామ పంచాయతీల్లో మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి పండుగను ప్రతి ఆడబిడ్డ ఘనంగా జరుపుకోవడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ పేదవాళ్ళ కళ్లల్లో కన్నీరు కారకుండా, ఒక చిన్న కోరికతో సొంత ఇల్లు కట్టించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌లో 1 లక్ష ఇళ్లు చొప్పున, ఇప్పటివరకు రెండు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8 లక్షల ఇళ్లను ఆడబిడ్డల పేరున మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్లలో ఇప్పటివరకు 2,21,500 ఇళ్ల నిర్మాణాలు ఈ దీపావళి నాటికి పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి దీపావళిని 'నా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' అనే కాన్సెప్ట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గూడెంలో, ప్రతి తండాలో, ప్రతి వార్డులో, డివిజన్లలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సెల్ఫీ కార్యక్రమాలను కూడా ఘనంగాఏర్పాటుచేశామన్నారు. పేదవాడికి ఆత్మధైర్యం, ఆత్మస్థైర్యం కల్పించాలనే ఉద్దేశంతో, వారి చిన్న కోరికను నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని, ఇప్పటివరకు రెండు విడతలుగా ఇళ్లు ఇవ్వగా, త్వరలోనే మూడు, నాల్గవ విడతలను కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి కులం, మతం, పార్టీ భేదాలు చూడకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు అందించామని, భవిష్యత్తులోనూ మూడో, నాల్గవ విడతల్లో కూడా ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ 40 వేల కోట్ల రూపాయలు పేద ఆడబిడ్డల ఇళ్ల నిర్మాణాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చామని, ఒక్క రూపాయి కూడా కరప్షన్ లేకుండా, ఒక్క పైస అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ చేశామని మంత్రి అన్నారు. భవిష్యత్తులో ఎవరెన్ని అవాకులు, చెవాకులు పేలినా పేదవాడి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ ఇందిరమ్మ ఇళ్లలోని పేద ఆడబిడ్డలందరికీ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన, గౌరవ ముఖ్యమంత్రి పక్షాన, స్వయంగా నా పక్షాన మంత్రి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, ఎంపిడివో రవికుమార్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లగూడెంగ్రామంలోఇందిరమ్మఇంటిలో దీపావళివేడుకలుపాల్గొన్న మంత్రి పొంగులేటి



నేలకొండపల్లినవంబర్8
మీడియా టుడే ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి 33 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం, ఆత్మగౌరవమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం నేలకొండపల్లి మండలం కోరుట్లగూడెం గ్రామంలో మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి వేడుకలు కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదవారి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లని, పేదవాడి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు, రెండవ విడతలో 2.5 లక్షల ఇళ్లు, అదనంగా హైదరాబాదులో మరో లక్ష ఇళ్లతో కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను 40 వేల కోట్ల రూపాయలతో నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు.మొదటి విడత ఇచ్చిన ఇళ్లలో ఇప్పటికే సుమారు 2 లక్షల 21 వేల ఇళ్లు పైచిలుకు గృహ ప్రవేశాలు జరగగా, మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రెండవ విడత ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులను ఫైనల్ చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా మూడో, నాలుగో విడతల్లో సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, పేదవాళ్లకు ఇళ్లతో పాటు వారు కట్టిన ఇంటి నిర్మాణ స్థాయిని బట్టి ప్రతి సోమవారం నాడు వారి ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు పూర్తయిన 2 లక్షల 21వేల ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులతో ఈరోజు మొట్టమొదటి దీపావళి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి అనే కాన్సెప్ట్‌తో డివిజన్ వారీగా, వార్డుల వారీగా, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు కలిసి ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి అన్నారు.పేదవారి మొఖంలో ఆనందము, సంతోషము, ధైర్యము చూడాలన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ఏకైక లక్ష్యమని, ఎవరు ఎన్ని విమర్శలు చేసినా పేదవాళ్లకు సాయం చేసే విషయంలో ఈ ప్రభుత్వం ఎన్నడూ వెనకడుగు వేయదని మంత్రిస్పష్టంచేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, దీపావళి పండుగ ఉదయం నుంచి జిల్లాలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, ప్రతీ ఇంటికి వెళ్లినప్పుడు ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, వారిని చూసి చాలా సంతోషం కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కట్టుకోవాలనేది జీవితాంతం కలని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడి ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న పేదలు నేడు ఎంతో గౌరవప్రదంగా ఇళ్లు కట్టుకుని బతుకుతున్నారని తెలిపారు. తమ పిల్లలతో కలిసి ప్రజలు ఎంతో సంతోషంగా దీపావళి జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు.నేలకొండపల్లి మండలంలో మొదటి విడతలో 691ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 621ఇళ్లు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ప్రజల్లో దీనిపై వేగవంతమైన పురోగతి మరియు పూర్తి భరోసా ఉందని, ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయనే నమ్మకంతో ప్రజలు ముందుండి ఇళ్లు కట్టుకుంటున్నారని తెలిపారు. రెండో విడతలో ఈ గ్రామంలో మరో 17ఇళ్లుకూడా సాంక్షన్ అయ్యాయని,విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూరుతుందని,ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి టి. సునీల్ రెడ్డి, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాకపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి జరుపుకున్న షబ్బీర్ అలీ

నూతన గృహాల్లో స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు

లబ్ధిదారుల ఇళ్లలో వెలిగిన పండుగ కాంతులు

కామారెడ్డి నవంబర్ 08, మీడియా టుడే:

కామారెడ్డి నియోజకవర్గం తిమ్మాకపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహాల్లో దీపావళి వేడుకలు మిన్నంటాయి. నిర్వహించిన ఈ సంబరాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఘనంగా జరుపుకున్నారు.చాలా సంవత్సరాలుగా సొంతింటి కలను నెరవేర్చుకోవాలని ఎదురుచూస్తున్న లబ్ధిదారులు మొగిలి పద్మ, మొగిలి శ్యామల, మంగలి రాజవ్వ, మంగలి లక్ష్మి, పంగ వనితల కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని 'ప్రజాపాలన' ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశాల అనంతరం ఆయా కుటుంబాలు జరుపుకున్న తొలి దీపావళి వేడుకల్లో షబ్బీర్ అలీ నేరుగా పాల్గొని వారి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల దంపతులకు ఆయన స్వయంగా స్వీట్లు తినిపించి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి సంబరాల్లో మునిగిపోయారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ"ఏళ్లతో సొంతింటి కోసం నిరీక్షించిన నిరుపేద కుటుంబాలకు ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నీడ దక్కడమే కాకుండా, వారి నూతన గృహాల్లో పండుగ వెలుగులు నిండడం ఎంతో సంతృప్తిని ఇస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక



ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి 57వ జన్మదిన వేడుకలు

-వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి బాణసంచా సంబరాలు



వర్ధన్నపేట నవంబర్ 08, మీడియా టుడే

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ పాలనలో పేరుకుపోయిన భారీ అప్పుల భారం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సవాలుగా మారినప్పటికీ, వాటిని అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా కొనసాగించడం అభినందనీయమన్నారు.అప్పుల భారం నుంచి అభివృద్ధి దిశగా అడుగులు!గత ప్రభుత్వ హయాంలో లక్షల కోట్ల రూపాయల అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భారంగా మారిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించకుండా ముందుకు సాగుతోందని దామోదర్ పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలతో వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. అదేవిధంగా సన్నబియ్యం పంపిణీ, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు, వైద్య రంగంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు రాష్ట్రంలో రహదారులు, విద్య, వైద్యం, సాగునీరు తదితర రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు.ఆర్థిక ఒత్తిళ్లను అధిగమిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాల విమర్శలకు తన అభివృద్ధి కార్యక్రమాల ద్వారానే సమాధానం చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, పీఏసీఎస్ డైరెక్టర్ కొండేటి మహేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, తిరుపెల్లి వాణి కుమారస్వామి, మహిళా నాయకురాలు లింగాల రజిత రెడ్డి, ఐనవోలు దేవస్థాన మాజీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుళ్ల రవి, మాజీ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, సమ్మెట సుధీర్, నాయకులు ఎం.డి. అప్సర్, ఐత యాకాంతం, నందిపాక భాస్కర్, ఐత సుధాకర్, వెంకట్ గౌడ్, సోహైల్ తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డ మున్సిపల్ కార్మికులు

విధి నిర్వహణలో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడటం అత్యంత ఆందోళనకరం.

సీతారాం ధూళిపాళ వ్యవస్థాపక అధ్యక్షులు,ది సిటిజన్స్ కౌన్సిల్
బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 08:

వార్డు 128, నెక్కాంపూర్ పరిధిలో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జరిగిన రెండు తీవ్రమైన విద్యుత్ ప్రమాదాలు -- బాధ్యత నిర్ధారణ మరియు చట్టబద్ధమైన కార్మిక భద్రతా నిబంధనలు అమలు చేయాలని సీతారాం ధూళిపాళ వ్యవస్థాపక అధ్యక్షులు,ది సిటిజన్స్ కౌన్సిల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వార్డు 128 పరిధిలో గత 48 గంటల్లో ఇద్దరు ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులు విధి నిర్వహణలో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడటం అత్యంత ఆందోళన కలిగించిందని సీతారాం ధూళిపాళ అన్నారు.ఈ ఘటనకు సంబంధించి డిప్యూటీ కమిషనర్ ,నార్సింగి సర్కిల్ 45,మరియు జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి జోన్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్-ూమీ్ా, నార్సింగి సర్కిల్ 45, అధికారులకు అవసరమైన చర్యల నిమిత్తం తక్షణ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.00

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 8):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం వారికి టిపిసిసి ఉపాధ్యక్షులు దిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి సతీమణి డాక్టర్ అనురాధ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే శక్తి, సామర్థ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

పేదవారి కల నెరవేరింది

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని ప్రారంభించిన,-మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నంశీ మీడియా టుడే
ప్రతినిధి నవంబర్8,



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిసిసి ఆదేశాల అనుసారం ఈరోజు దీపావళి పండుగ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని సత్యం తండా చెందిన నేనావత్ స్వప్న రమేష్ రాథోడ్ ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులుఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు,పేదల జీవితాల్లో కొత్త వెలుగుల ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా,ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ,వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్న సందర్భంగా నిర్వహించిన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి గారు.సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కన్న కల.ఆ కల నెరవేరిన వేళ ప్రతి ఇంట్లో ఆనందం,ప్రతి కుటుంబంలో ఆత్మవిశ్వాసం వెల్లివిరుస్తున్నాయి."పేదవాడి సొంతింటి కల నెరవేరితే,ఆ ఇంట్లో వెలిగేది కేవలం దీపం కాదు,ఒక కుటుంబం భవిష్యత్తు" "గూడు లేని నిరుపేదకు గూడు కల్పించడం.వారి జీవితాల్లో కొత్త ఆశలకు పునాది వేయడం""ప్రతి పేదింటా ఆనందం వెల్లివిరియాలి.ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన నివాసం కలగాలి"ఇందిరమ్మ ఇల్లు--పేదల ఆత్మగౌరవానికి చిరునామా గృహప్రవేశం సందర్భంగా బానసంచాలు పేలుస్తూ కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపిస్తూ అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రామావత్ రాందాస్ నాయక్,కుమార్ నాయక్, కమలాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రజిత మరియు ముఖ్య నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా నవంబర్ 8)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టా వెంకన్న పాల్గొని ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం.డి. రసూల్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

కురుమిద్దలో దేవాలయం నిర్మాణం



ఇబ్రహీంపట్నం మీడియా టుడే ప్రతినిధి నవంబర్ 8,

యాచారం మండల కేంద్రంలోని కురుమిద్ద గ్రామంలో శ్రీ సత్యనారాయణ స్వామి గుడి నిర్మాణం కార్యక్రమం గ్రామ ప్రజలు ప్రారంభించారు.గుడి నిర్మాణం కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చారు.నీలం వెంకటేష్ గుడి నిర్మాణం కోసం 1,60,000రూపాయలు మరియు మీర్ఖాన్పేట్ వాస్తవ్యులు బ్రాహ్మణపల్లి శేఖర్ మాజీ సర్పంచ్ వారు తల్లి పేరు మీద 50,000రూపాయలు గుడి నిర్మాణం కోసం ఇవ్వడం జరిగింది.దేవాలయ కమిటీ చైర్మన్ బందే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని ఇలాంటి పుణ్య కార్యాలలో అందరూ భాగస్వాములు అవ్వాలని ఆ దేవుడి కరుణ కృప అందరిపైనా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు

భూంపల్లిలో ప్రధాని మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

భూంపల్లి (సదాశివనగర్):మీడియా టుడే,



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు కలిసి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సురపరిపాలనలో దూసుకుపోతోందని, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గడిలా కిషన్ రావు, వడ్ల రాజేందర్,వడ్ల నర్సింలు, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జ్ తీపిరి శెట్టి భాస్కర్, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, నవంబరు08/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం యావపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులకు పట్టుబట్టలు, స్వీట్లు, టపాకాయలు అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారి ఇంట్లో ఆనందోత్సాహాలు నింపారు.

ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు ఆధ్వర్యంలో



మీడియా టుడే వలిగొండ నవంబర్ : 08

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు పనిచేస్తూ పాదయాత్ర నిర్వహించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా అన్ని తానై కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను నాయకులను కార్యకర్తలను సమన్వయపరిచి ఎన్నికల బరిలో దిగి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ మన్ననలు పొంది రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలతో ముందు ఉంచాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాడే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా పాలన పేరుతో బడుగు బలహీన నిరుపేద వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరువవడానికి 6 గ్యారంటీల ద్వారా రాష్ట్ర ప్రజలకు చేరువై ఆరు గ్యారెంటీలు అమలుపరుస్తూ మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత విద్యుత్తు, నిరుపేద వర్గాల వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వివిధ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల ప్రేమానురాగాలకు చేరువై రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడానికి తన వంతు కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి అని ఆయన 57వ జన్మదిన వేడుక సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సంజీవరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మైసోళ్ల ప్రవీణ్ కుమార్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం సింగిల్ విండో డైరెక్టర్ ఎమ్మే మల్లేశం సీనియర్ నాయకులు కాసుల వెంకన్న ఐటి పాముల రవీంద్ర కొండూరు భాస్కర్ మారగోని నరసింహ చిలుకూరి సత్తిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య నాయకులు కొండూరు సాయి ఐటిపాముల కుమార్ ఎమ్మె లింగస్వామి, స్వామి గోపాల్ తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బిఆర్ఆర్ ఫౌండేషన్ నిరుద్యోగ యువకులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేత

ఇబ్రహీంపట్నం మీడియా టుడే ప్రతినిధి నవంబర్8,



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంచాల మండలం ఆరుట్ల,మంచాల బండలేమూరు, చెన్నారెడ్డి గూడ , పటేల్ చెరువు తండా గ్రామాలలో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి చేతుల మీదుగా నిరుద్యోగులకు పోటీ పరీక్షలు సంబంధించిన ఉచిత స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా బూడిద రామిరెడ్డి మాట్లాడుతూ నేటి యువకులు రేపటి దేశ పౌరులు కాబట్టి యువకులు సమాజ పట్ల బాధ్యతాయుతంగా ఉండి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ద మిషన్ సీఐ ఏడుకొండల్ బుస్సు పుల్లారెడ్డి చిందం రఘుపతి ఫౌండేషన్ సభ్యులు పున్నం రాము మంగ ఐలేష్ అశ్వల బాలరాజ్ కాట్రోత్ రాజు ఎండి సద్దాం హుస్సేన్ బి వెంకటేష్ ఎండి షాకీర్ గణేష్ బాహుబలి శివ గ్యార శేఖర్ లింగం యాదవ్ మోహన్ జే వెంకీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, నవంబరు08/
మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో, తుర్కపల్లి మండలం సంగ్య తండాలో ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం నిర్వహించి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పట్టుబట్టలు, స్వీట్లు, టపాకాయలు అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.వారి నూతన గృహంలో అడుగుపెట్టి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొని వారి ఆనందాన్ని రెట్టింపు చేశారు.

కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో36వ సబ్ జూనియర్ బాలుల కబ్బడ్డి సెలక్షన్స్

ఆలేరు ఆర్సీ, నవంబరు08/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 36వ సబ్ జూనియర్ బాలుల కబ్బడి సెలక్షన్స్ స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించారు. ఇట్టి ఎంపికలో సుమారు 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి కందడి దశరథ రెడ్డి, రాష్ట్ర కబడ్డీ రెఫరీ మాదాస్ జోసెఫ్, క్రీడాకారులకు దుస్తులు అందజేసిన సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు ఎండి ఖదీర్, మరియు క్రీడాకారులకు రవాణా చార్జీలు అందజేసిన నరముల మల్లేష్ యాదవ్. స్వామి,సెలక్షన్ కమిటీ సభ్యులు ఆచ్చిన సురేందర్, చిందం విజయ్ కుమార్, మంగళగిరి నరేష్ . సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్. టెక్నికల్ సభ్యుడు పారానందు రాహుల్ తేజ, బైరి చండీశ్వర్, సంపత్ రవి,ఈశ్వర్ నాయక్, మరియు ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు.

రాజపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్లి గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు ఆర్సీ, నవంబరు08/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులకు పట్టుబట్టలు, స్వీట్లు, టపాకాయలు అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారి ఇంట్లో ఆనందోత్సాహాలు నింపారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటాన్ని ఇంట్లో నెలకొల్పారు.

సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సేవాదళ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ

ఆలేరు ఆర్సీ, నవంబరు08/
మీడియా టుడే:

సేవాదళ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు.రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవారికి ఇంద్రమ్మ ఇండ్లు ఐదు లక్షల వరకు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు కరెంటు బిల్లు మాఫీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కొరకు సూచన నాయకుడు యనమల రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతం కొరకు పనిచేస్తామని సేవాదళ్ తరపున జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ముదిరాజ్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ పల్లెర్ల యాదగిరి సామల రవీందర్ డాకూర్ ప్రకాష్ సుబ్బూర్ శ్రీనివాస్ జలతరాజు రాజశేఖర్ సురేందర్ వేశారా రాజు గుత్తి శివుడు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో అడుగు అడుగున బెల్టు షాపులు

బెల్టు షాపులకు కూడా టెండర్ వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వచ్చును కదా! కొత్త క్రిష్ణ

ఆలేరు ఆర్సీ, నవంబరు08/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండల కేంద్రంలో అడుగు అడుగున బెల్ట్ షాపులు, లంచాల మాయలో ఎక్సైజ్ అధికారులు.పేరుకే హోటల్స్, కిరాణం షాపులు నడిపించే దందా మొత్తం బెల్ట్ షాపులు బెల్ట్ షాపు లేని గ్రామం లేదు, బెల్ట్ షాప్ లేని వార్డు లేదు. బెల్ట్ షాప్ లకు కూడా టెండర్ వేస్తే ప్రభుత్వంకు ఆదాయం వస్తుంది కదా!అంటున్న కొత్త క్రిష్ణ.

కడారి గూడెంలో ఘనంగా ఇందిరమ్మఇంట్లో దీపావళి సంబరాలు

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు.

వర్ధన్నపేట, నవంబర్ 8, మీడియా టుడే



వర్ధన్నపేట మండలం, కాదరిగూడెం గ్రామ లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీడీవో వెంకటరమణ, సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై సంబరాల్లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఏఈ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

ఆపదలో ఉన్న మెకానిక్ కుటుంబానికి చిలుకూరు ప్రెస్ క్లబ్ చేయూత

మానవత్వమే ప్రధాన లక్ష్యంగా సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రెస్ క్లబ్ ప్రాధాన్యం

అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ చొరవతో రూ.3 వేల విలువైన నిత్యావసర సరుకుల పంపిణీ



చిలుకూరు,నవంబర్ 08 మీడియా టుడే

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సమాజ సేవలో జర్నలిస్టులు ముందుండాలని చిలుకూరు మండల ప్రెస్ క్లబ్ నిరూపించింది. బైక్ ప్రమాదంలో గాయపడి గత రెండు నెలలుగా పనికి వెళ్లలేక జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిలుకూరు మండలానికి చెందిన బైక్ మెకానిక్ మొగల్ నయీంపాషా కుటుంబానికి ప్రెస్ క్లబ్ సభ్యులు చేయూత అందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ చొరవతో రూ. 3 వేల విలువైన నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను కుటుంబ సభ్యులకు అందజేశారు.ప్రమాదం కారణంగా వృత్తికి దూరమై కుటుంబ పోషణ భారంగా మారిన నయీంపాషా పరిస్థితిని గుర్తించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ తోటి జర్నలిస్టులతో చర్చించి సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారంతో నిత్యావసర సరుకులను సమకూర్చి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ మాట్లాడుతూ జర్నలిస్టులు కేవలం వార్తల సేకరణ, ప్రచురణకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న సమస్యలను గుర్తించి, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సహాయం అందేవిధంగా చూస్తామని తెలిపారు. సమాజంలో సేవాభావం, మానవత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు.ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి నిత్యావసర సరుకులు అందించిన చిలుకూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులకు మొగల్ నయీంపాషా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ (ప్రజావాణి), నూకపంగు వీరబాబు (నినాదం), కందుకూరి వంశీకృష్ణ (జనం సాక్షి), అమరగాని కృష్ణ గౌడ్ (మీడియా టుడే), గవిని ఆంజనేయులు (మన దీపం), బొలిశెట్టి నాగేంద్రబాబు (అక్షిత న్యూస్), కందుకూరి కృష్ణమూర్తి (విజన్ ఆంధ్ర), లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ), ఐనుద్దీన్ (జనం న్యూస్), వేముల వెంకటేష్ (ఎన్ 24 న్యూస్), న్యాయవాది కన్నం సాహెబ్, బీఆర్ఎస్ నాయకులు షేక్ పాషా, మసీదు కమిటీ అధ్యక్షులు యూసఫ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆలేరు ఆర్సీ, నవంబరు08/మీడియా టుడే:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,ప్రజా నాయకులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు (ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీనా యకులు, కార్యకర్తలు ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు కందడి అనంత రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేంద్ర గుప్త, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సర్పపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట ఉపేందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు పరకాల అంజయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సోముల వెంకట్ రెడ్డి, ఆత్మకూరు గ్రామశాఖ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్,ఓబీసీ సెల్ అధ్యక్షుడు గుండెగాని ఐలయ్య, బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జహంగీర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు రాజు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సోముల యాదగిరి, వార్డు మెంబర్లు రాగటి మచ్చ గిరి, కూరెళ్ళ అనిల్, సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల మహేష్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్,ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, సీనియర్ నాయకులు జన్నాయికోడె యుగేందర్, కానుకుంట్ల యాదగిరి, తవిటి రాములు, తవిటి వెంకటేశ్వర్లు, మొలుగూరి సత్యనారాయణ, వెలమకన్నె స్వామి,గుండెగాని కిరణ్, దబ్బెటి రాములు గౌడ్, బద్దుల లక్ష్మణ్, సూరారం శ్రీకాంత్,చెపురి సాయి సోమేశ్వర్, దిగోజు భరత్ చారి, తదితరులు పాల్గొన్నారు.

దీపావళి సందర్భంగా ఫైర్ ఆఫీసర్‌కు ఘన సన్మానం

చిలుకూరు,నవంబర్ 08 మీడియా టుడే

దీపావళి పండుగ సందర్భంగా బాలాజీ నగర్ అగ్నిమాపక శాఖ ఫైర్ ఆఫీసర్ డాక్టర్,, కె.బాబును చిలుకూరు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పండుగ సందర్భంగా అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అగ్నిమాపక సేవల ద్వారా ప్రజల భద్రతకు అందిస్తున్న సేవలను గుర్తించి ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, అగ్నిమాపక సిబ్బంది ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ (ప్రజావాణి), నూకపంగు వీరబాబు (నినాదం), అమరగాని కృష్ణగౌడ్ (మీడియా టుడే), బొలిశెట్టి నాగేంద్రబాబు (అక్షిత), మహమ్మద్ ఐనుద్దీన్ (జనం న్యూస్),సిబ్బంది యం.శ్రీనివాసరావు, ఎస్.సురేందర్ రెడ్డి,ఆరె.రవికుమార్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్

భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడే నవంబర్ 8



పోవాలాచిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీ కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని ఆ భగవంతుణ్ణి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కొడారి అశోక్ పర్లపెల్లి రవి బండి భగవాన్ కొడారి ఓదెలు మటికి సుజాత రవీందర్ గాజే హేమలత అశోక్ జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు బుర్ర శ్రీనివాస్ గజ్జి రవి మెరుగు సంపత్ గుండెపురెడ్డి రవీందర్ రెడ్డి గంగాధర రవీందర్ గుర్రపు తిరుపతి బుర్ర లక్ష్మణ్ కంచర్ల కిష్టయ్య బుర్ర శంకర్ ముద్దన నాగరాజు సిరిపురం కుమారస్వామి మేడిపల్లి శ్రీనివాస్ గ్రామశాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి చెన్నూరి రాజేశ్వర్ రావు గజ్జి రవి యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ

ఆలేరు ఆర్సీ, నవంబరు08 /మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్యకి ఆదివారం రోజు దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాల్వాతో సన్మానం చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నీలం పద్మ ,మాజీ ఆలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నీలం వెంకటస్వామిలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆయురా ఆరోగ్యలతో ప్రజలు కలకాలం సంతోషంగా ఉండాలని లక్ష్మీదేవి కటాక్షం అందరికీ ఉండాలని కలగాలని కోరుకుంటున్నామనీ అన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్ళపెల్లి భాస్కరరావు

భూపాలపల్లి / గణపురం మీడియా టుడే నవంబర్ 8



గణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలని, రాష్ట్రంలోని పేదలు, రైతులు, మహిళలు, యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరుకున్నారు.రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ వేడుకలతో ఘనపురం మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి, నవంబర్ 8 (మీడియా టుడే ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలనుపురస్కరించుకుని కూక ట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరిన్ని

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు,లబ్ధిదారుల

ఇళ్లకు వెళ్లి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన, బి మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి.



ఇబ్రహీంపట్నం మీడియా టుడే ప్రతినిధి నవంబర్8,

నూతన వస్త్రాలు అందజేసి, టపాకాయలు కాలుస్తూ సందడి.అర్హులందరికీ ఇళ్లు ఇప్పించే బాధ్యత మాదేనని అభిషేక్‌రెడ్డి హామీ.ఇళ్లలో వెలిగిన దీపాల కాంతులు,కుటుంబ సభ్యుల ముఖాల్లో చిరునవ్వులు.ఎన్నో ఏళ్ల నిరీక్షణకు సొంతింటి రూపంలో ఫలితం దక్కడంతో నిండిన ఆనందం.ఇలా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ వేళ పండుగ శోభ వెల్లివిరిసింది.పేదల సొంతింటి కలను నిజం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం లబ్ధిదారుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం దీపావళి పర్వదినాన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి మంచాల మండలం లింగంపల్లి,ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామాల్లో పర్యటించారు.ఆయా గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి, లబ్ధిదారుల కుటుంబాలను కలుసుకున్నారు.తమ ఇంటికి వచ్చిన అభిషేక్‌రెడ్డికి లబ్ధిదారులు,కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన అభిషేక్‌రెడ్డి.వారికి నూతన వస్త్రాలు అందజేసి,స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి టపాకాయలు కాలుస్తూ దీపావళి సంబరాల్లో పాలుపంచుకున్నారు. చిన్నారులతో కలిసి బాణసంచా కాలుస్తూ,వారితో సరదాగా ముచ్చటిస్తూ సందడి చేశారు. పండుగ వేళ తమ ఇంటికి వచ్చి, తమ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా కలిసిపోయి సంబరాలు జరుపుకోవడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.దశాబ్దాల కల ప్రజాపాలనలో సాకారంఆర్థిక ఇబ్బందుల కారణంగా సొంత ఇల్లు నిర్మించుకోలేక దశాబ్దాలుగా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని,చివరకు ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తమ జీవితకాల స్వప్నం నెరవేరిందని పలువురు లబ్ధిదారులు భావోద్వేగానికి గురయ్యారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవ,కృషితోనే తమకు సొంతింటి భాగ్యం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు.తమ జీవితాల్లో ఈ దీపావళి నిజమైన వెలుగులు నింపిందని కృతజ్ఞతలు తెలిపారు. అర్హులందరికీ ఇళ్లు అందేలా కృషి చేస్తాం,అభిషేక్‌రెడ్డితొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాని అర్హులకు రెండో దశలో ఇళ్లు మంజూరవుతున్నాయని అభిషేక్ తెలిపారు.ఇంకా ఎవరైనా అర్హులు ఇళ్లు పొందకుండా మిగిలిపోయి ఉంటే వారి వివరాలను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లి,అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు సంజీవరెడ్డి,శివ,పంచాయతీ కార్యదర్శలు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి,లింగం, మంఖాల దాసు,శ్రీశైలం, మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ కరుణాకర్, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ అయాన్ పటేల్, రాజేశ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

బాలాపూర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 08 న్యూస్:

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్--58లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఖాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక పార్టీ అధ్యక్షులు, పోటీ చేసిన కార్పొరేటర్ అభ్యర్థులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, లేబర్ అడ్డా సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

బడంగ్‌పేట్‌లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 08 న్యూస్:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజాపాలన దిశగా నడిపిస్తూ, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని అన్నారు.అనంతరం టీపీసీసీ పిలుపు మేరకు బడంగ్‌పేట్‌లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు టింగ్లికర్ రఘువీర్ ప్రసాద్ ఇంటికి వెళ్లి మిఠాయిలు పంపిణీ చేశారు. టపాకాయలు కాల్చి దీపావళి పండుగను లబ్ధిదారుడి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, కార్పొరేషన్ వైస్ చైర్మన్ బంగారి బాబు, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, చల్లా బాల్ రెడ్డి, సిద్ధాల శ్రీశైలం, నిరుడు శ్రీరాములు తదితర నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లంపల్లిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ముఖ్యమంత్రి, మంత్రి సీతక్క చిత్రపటాలకు సర్పంచుల పాలాభిషేకం

జేడి మల్లంపల్లి, నవంబర్ 08,(మీడియా టుడే)

మల్లంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల ప్రకారం, మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామాల అభివృద్ధికి సర్పంచులకు నేరుగా నిధులు కేటాయించి పల్లెల ప్రగతికి బాటలు వేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకే దక్కుతుందని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. అనంతరం మల్లంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ల్యాద శ్యామ్ రావు, ములుగు పిఏసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కల చిత్రపటాలకు సర్పంచులు, నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోందని నాయకులు అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు,



కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అధికారం లేకపోయినా ఆదరణ తగ్గని గులాబీ జెండా

కేసీఆర్ అభివృద్ధి, కేటీఆర్ యువతకు ఇస్తున్న ప్రాధాన్యతే ఆకర్షణ.

పానుగోడులో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు. - కండువాలు కప్పి ఆహ్వానించిన కడియం వెంకట్ రెడ్డి

సూర్యాపేట / గరిడేపల్లి, నవంబర్ 08.
మీడియా టుడే:

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ఆ పార్టీ పట్ల ప్రజల్లో ముఖ్యంగా యువతలో ఆదరణ ఏమాత్రం తగ్గలేదని హుజూర్‌నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం ఉన్న సమయంలో పార్టీలోకి రావడానికి చాలామంది ఆసక్తి చూపుతారని కానీ అధికారం లేని సమయంలో కూడా పార్టీ సిద్ధాంతాలు నాయకత్వంపై నమ్మకంతో ముందుకు వచ్చేవారే నిజమైన పార్టీ కుటుంబ సభ్యులని అన్నారు. ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేని సాధారణ యువకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం అభినందనీయమని తెలిపారు.అధికారంలో ఉన్న పార్టీ వైపు వెళితే పదవులు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందవచ్చనే ఆలోచన ఉన్నప్పటికీ, అలాంటి ఆశలు పెట్టుకోకుండా కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి యువత బీఆర్ఎస్



వైపు అడుగులు వేయడం శుభపరిణామమని అన్నారు. తెలంగాణలో గతంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువతకు ఇస్తున్న ప్రాధాన్యత నాయకత్వ లక్షణాలు యువతను ఆకర్షిస్తున్నాయని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటిమీద బుడగల్లా మారాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్న ప్రజలు తిరిగి బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనను రాక్షస పాలనగా అభివర్ణిస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని, కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తేనే తెలంగాణకు శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నాం:ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన యువకులు మాట్లాడుతూ.. తమకు ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేదని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. అలాగే కేటీఆర్ యువతకు ఇస్తున్న ప్రాధాన్యత, బీఆర్ఎస్ నాయకత్వంపై ఉన్న నమ్మకంతోనే పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని పార్టీలో చేరినబంటు సుధాకర్, యల్లపుల రాములు, కొండమీద వెంకటేష్, మీడిసెనమెట్ల నవీన్ అన్నారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ ఎంపీటీసీ మేళ్లచెరువు వెంకటరమణ, మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్ కుమార్, నాయకులు బిల్లా వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు అనంతు కరుణాకర్ గౌడ్, రామ్ మధు, రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు

ఆలేరు ఆర్సీ, నవంబరు08/మీడియా టుడే:



అధర్మం అంతమొందించి, ధర్మాన్ని స్థాపించి, అసురీ శక్తులపై దైవీశక్తులు విజయం సాధించిన రోజు ఈ దీపావళి.మనలోని రాక్షస గుణాలు సమసిపోయి దైవీ గుణాలు పెంపొందాలని, అరిషడ్వర్గాలనే అంతర్గత శత్రువులు నశించి, జ్ఞానమనే వెలుతురును భగవంతుడు మనకు ప్రసాదించాలని ఆ అమ్మవారి కరుణాకటాక్ష వీక్షణాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ప్రశాంత జీవితం గడపాలని కోరుకుంటూ హిందూ బంధువులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మోత్కూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసుదన్ యాదవ్.

దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి

తెలంగాణ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

సూర్యాపేట, నవంబర్ 08. మీడియా టుడే:



చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని, దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులతో నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళి పండుగను జరుపుకుంటామని, నరకాసుర వదతో దీపావళి పండుగ జరిగినట్లు, మన తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ సాధనలో నూతనోత్తేజంతో ముందడుగు వేయాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పూజలకు ప్రత్యేకమైన కార్తీక మాసంలో చేసే పూజలు ఫలించాలని ఆయన ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ దీపాలు శుభాకాంక్షలు తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు, తుమ్మల అభిమానులకు మంత్రి తుమ్మల కీలక విజ్ఞప్తి

మీడియా టుడే / సత్తుపల్లి - నవంబర్ 8.



నా మనసు తెలుసుకొని మీరు ప్రవర్తించండి ఎక్కడ ఎలాంటి ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయవద్దు నా బర్త్ డే అని ఎలాంటి ఆటల పోటీలు నిర్వహించవద్దు మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు కీలక ఆదేశాలు ఈనెల 15వ తేదీన నా పుట్టినరోజు అంటూ చేస్తున్న హడావుడికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు, కీలక సూచనలు ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నా పుట్టినరోజును పురస్కరించుకొని ఎక్కడ ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు.45 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ఇలాంటివి నాకు ఇష్టం ఉండవని నా మనసును తెలుసుకొని మీరు ప్రవర్తించాలని మంత్రి తుమ్మల తన అభిమానులకు కీలక సూచన చేసారు. కొందరు నాయకులు నాకు ఫోన్ చేసి ఆటల పోటీలు నిర్వహిస్తామని చెబుతున్నారని అలాంటివి నాకు పొరపాటున కూడా ఇష్టం ఉండవని మంత్రి తుమ్మల సీనియర్ నాయకులకు తెలిపారు.నేను గతంలో చాలా సార్లు మీకు బహిరంగంగానే చెప్పానని మళ్లీ మళ్లీ చెబుతున్నాను నా మనసును అర్థం చేసుకోండి నన్ను అర్థం చేసుకోండి జన్మదినమని ఎక్కడా హడావుడి చేయవద్దు ఎమ్మెల్యేలు కూడా క్యాంపు కార్యాలయంలో తన బర్త్ డే సందర్భంగా కేక్ కటింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని మంత్రి తుమ్మల తెలిపారు. నా రాజకీయ జీవితాన్ని మీరు క్షుణంగా పరిశీలించండి. ఎలాంటి ఫ్లెక్సీలు కానీ, కేక్ కటింగ్ లు చేసిన నేను సహించేది లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తేల్చి చెప్పారు.

ఇందిరమ్మ ఇండ్లలో వెలుగుల దీపావళి

ప్రతి పేద కుటుంబంలో ఆనందాల వెలుగు -పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 8):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బర్ల పుష్పలత, కృష్ణయ్య నూతన ఇందిరమ్మ ఇంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి"లి వేడుకల్లో పాల్గొని, కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ ఉపాధ్యక్షులు డ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు అనంతరంఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతి ఇంటా వెలుగులు నింపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవం, ఇందిరమ్మ ఇంట్లో దీపావళి ప్రతి గుండెల్లో ఆనందం కలిగిస్తుందని పేర్కొన్నారు.

మోటకొండూరు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం

మహిళా సంఘం భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు ఆర్సీ, నవంబరు08/ మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం దిలావర్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులకు పట్టుబట్టలు, స్వీట్లు, టపాకాయలు, యాట పొట్టేలు ,అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 8):



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం వీరంరాజు పల్లి గ్రామంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు చేసు కున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ కుటుంబ సభ్యులు సీనియర్ నాయకులు చల్ల చంద్రశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, నాగయ్య గౌడ్, ఎం. రాములు, వార్డు నెంబరు బి. గణేష్, వార్డ్ నెంబరు బి. నాగయ్య మేస్త్రి, శ్రీరాములు,భాస్కర్ రెడ్డి, జంగి రెడ్డి,ఎం.లింగయ్య, డి. లింగయ్య, గండు శ్యామలమ్మ, ఎం అరుణమ్మ, ఐల శంకరయ్య గౌడ్, గండు వెంకటయ్య గౌడ్, మాజీ డైరెక్టర్ ఎం. చంద్రయ్య మరియు శ్యాంసుందర్ రెడ్డి బి. ఎట్టయ్య, నరేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు లాలయ్య, మార్కెట్ డైరెక్టర్ వైయస్సార్ వెంకటయ్య.

దీపావళి కానుకగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ

గ్రామ పరిశుభ్రతలో కార్మికుల సేవలు అభినందనీయం

సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు



ఇల్లంతకుంట మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 08 :

ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామంలో దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం రోజు నూతన గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు తో పాటు పాలకవర్గం సభ్యులతో కలిసి నూతన దుస్తులు అందజేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు అన్నారు. నిత్యం వీధుల శుభ్రత చెత్త సేకరణ పరిసరాల పరిశుభ్రత వంటి పనులతో ప్రజారోగ్య పరిరక్షణకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పండుగ వేళ కార్మికులకు కొత్త దుస్తులు అందజేయడం ద్వారా వారిలో ఆనందాన్ని నింపడంతోపాటు వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం సంతోషకరమని తెలిపారుగ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎంతో ముఖ్యమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిముంజ అనిత విక్రమ్ , వార్డు సభ్యులు గజ్జల దేవరాజ్ , బర్ల రమేష్ , జాప భాస్కర్ రెడ్డి , జక్కుల రజిత రమేష్ , పొన్నం వైష్ణవి చందు ఎ ఎం సి డైరెక్టర్ వాడే శ్రీనివాస్ రెడ్డి , ఇందిరమ్మ కమిటీ మెంబర్ గజ్జెల కరుణ , గ్రామ పంచాయతీ కార్యదర్శి , గ్రామ ఆర్గనైజేషన్ సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 08 న్యూస్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరిం చుకుని హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారా యణ, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు, వైస్ చైర్మన్లు, డివిజన్ అధ్యక్షులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను నిర్వహించారు.

వృథాగా పోతున్న కోదాడ పెద్ద చెరువు నీరు!

పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు.. నీటి వృథాపై రైతుల్లో ఆందోళన!



అనంతగిరి,నవంబర్ 08 (మీడియా టుడే):

కోదాడ పట్టణంలోని పెద్ద చెరువుకు సంబంధించిన నీరు వృథాగా బయటకు పోతున్నప్పటికీ సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతో విలువైన సాగునీరు ఇలా వృథాగా పోతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే, మరోవైపు చెరువులోని నీరు వృథాగా పోతుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అంటున్నారు. నీటి వృథాను అరికట్టేందుకు తక్షణమే చర్యలు చేపట్టి, నీటి ప్రవాహానికి కారణాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ ఉన్నతాధికారులు స్పందించి చెరువు నీరు వృథాగా పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని లక్ష్మీపురం, తమ్మర, అల్వాలపురం గ్రామ అధికారులను కోరుకుంటున్నారు.

సత్తుపల్లి ఏరియా జి.ఎం వెంకటాచారి కి కృతజ్ఞతలు

ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్

మీడియా టుడే/సత్తుపల్లి- నవంబర్ 8.



సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో అన్ని డిపార్ట్మెంట్ ల ఏర్పాటుకు కృషి చేసిన జనరల్ మేనేజర్ వెంకటాచారి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్తుపల్లి ఏరియా ఉద్యోగుల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతికుమార్.తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియా నుండి సింగరేణి సంస్థ వార్షిక ఉత్పత్తి లక్ష్యంలో అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతున్నప్పటికీ ఉద్యోగుల సౌకర్యార్థం సత్తుపల్లి ఏరియా జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు లేకపోవడం వల్ల ఉద్యోగులు ప్రతి చిన్న సమస్యకి కొత్తగూడెం వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భంలో కార్మికుల పక్షాన ఐఎన్టీయూసీ యూనియన్ అభ్యర్థన మేరకు ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి చొరవతో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మరియు సింగరేణి సంస్థ డైరెక్టర్ లను ఒప్పించి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్ని డిపార్ట్మెంట్లు ఏర్పాటుకు కృషి చేశారని తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడ్డ సత్తుపల్లి ఏరియాలో ఉద్యోగుల సౌకర్యం డిస్పెన్సరీ ఆధునికరణ , సింగరేణి గ్రౌండ్ , స్విమ్మింగ్ పూల్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి మాట్లాడుతూ ఏరియాలో రక్షణ , నాణ్యతతో కూడిన బొగు ఉత్పత్తి , రవాణా సాధిస్తూ సింగరేణిలో సత్తుపల్లి ఏరియాను అగ్రగామిగా నిలుపుటకు ఉద్యోగులందరూ కృషి చేయాలని తెలియజేస్తూ కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం ఎప్పుడూ సహకరిస్తుందని తెలియజేశారు.

కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య ఆశయాలను కొనసాగిద్దాం

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు



మీడియా టుడే ఎర్రుపాలెం:

మధిర మాజీ సమితి అధ్యక్షులుఅమరజీవి కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య ఆశయాల తో పార్టీని బలోపేతం చేస్తూ ఆయన స్ఫూర్తితో ముందుకు కొనసాగాలనిసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.ఎర్రుపాలెం మండలం పరిధిలోని మీనవోలు సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవి రామశెట్టి పుల్లయ్య పదవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత రామిశెట్టి పుల్లయ్య విగ్రహంతో పాటు పలువురు అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో ఏర్పడ్డ ఎర్రజెండాను వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ముందుకు కొనసాగుతూ పార్టీ విస్తరణ కొరకు వారి జీవితాలను త్యాగం చేసిన మహనీయులని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై నిరంతరం పోరాటాలు చేయడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళులని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా,కొడకంటి ఉద్దండు,మేకల పెద్దపుల్లయ్య,షేక్ మొహిద్దిన్,కుర్ర వెంకటరామయ్య, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి మణికంఠ హోటల్ ప్రారంభం

ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



మీడియా టుడే/ సత్తుపల్లి
నవంబర్ 8.

సత్తుపల్లి పట్టణంలోని కాకరపల్లి రోడ్డులో మట్టా యువసేన సభ్యులు సాయి శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మణికంఠ క్యాటరింగ్ మరియు హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హోటల్‌ను ప్రారంభించి నిర్వాహకులు సాయి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నూతన వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని, మరెంతో మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, వార్డు కౌన్సిలర్ హకీమ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ నారాయణఖేడ్ మండల

చైర్మన్ కర్ర రమేష్‌కు ఈరోజు నియామక పత్రం, ఐడీ కార్డ్ అందజేత



నారాయణఖేడ్: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ (National Human Rights and Social Justice Commission) నారాయణఖేడ్ మండల్ చైర్మన్‌గా వారం క్రితం నియమితులైన కర్ర రమేష్‌కు ఈరోజు (ఆదివారం) అధికారికంగా ఐడీ కార్డ్ మరియు నియామక పత్రాన్ని అందజేశారు. నారాయణఖేడ్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ ముఖ్య అతిథిగా హాజరై, కర్ర రమేష్‌కు ఈ పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ రహీమ్ మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన, బాధితుల హక్కుల రక్షణ కోసం కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. వారం క్రితం మండల్ చైర్మన్‌గా నియమితులైన కర్ర రమేష్‌కు ఈరోజు అధికారిక పత్రాలు అందజేశామని, ఆయన నేతృత్వంలో నారాయణఖేడ్ మండల పరిధిలో సామాజిక న్యాయం అందించడంలోనూ, మానవ హక్కుల పరిరక్షణలోనూ కమిషన్ మరింత చురుగ్గా పని చేయాలని ఆకాంక్షించారు.అనంతరం నూతన మండల్ చైర్మన్ కర్ర రమేష్ మాట్లాడుతూ.. వారం క్రితం తనను చైర్మన్‌గా నియమించి, ఈరోజు స్వయంగా నారాయణఖేడ్‌కు విచ్చేసి ఐడీ కార్డ్, నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర చైర్మన్ రహీమ్‌కు మరియు కమిషన్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మండల పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి, మానవ హక్కుల ఉల్లంఘనలపై నిరంతరం పోరాడుతూ బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషన్ ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతూ పట్టుబడిన తొమ్మిది మంది అరెస్ట్

రూ.1.44 లక్షల నగదు స్వాధీనం : ఎస్ఐ మోతిరామ్

సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 08



రుద్రంగి మండల కేంద్రంలో పేకాట ఆడుచున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ మోతిరామ్ పోలీసు సిబ్బంది దాడి చేసి తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం గ్రామంలోని ఓ ఇంట్లో కొందరు పేకాట ఆడుతున్నట్లు రుద్రంగి ఎస్ఐ మోతీరామ్‌కు సమాచారం అందగా. దీంతో ఆయన సిబ్బందితో కలిసి పక్కా ప్రణాళికతో ఆ ఇంటిపై దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,44,520 నగదు, తొమ్మిది సెల్‌ఫోన్లు, జూదానికి సంబంధించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా పేకాట ఆడినా, నిర్వహించినా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ మోతీరామ్ తెలిపారు . జూదానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్ఐఆర్ కార్యక్రమంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో పరకాల నియోజకవర్గం

బీఎల్ఓలు, బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీలకు

దీపావళి కానుకగా నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే రేవూరి

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం పట్ల పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన బీఎల్ఓలు, బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీల సేవలను అభినందిస్తూ దీపావళి పండుగ సందర్భంగా వారికి నూతన వస్త్రాలను బహుకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, బీఎల్ఏలు చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సమన్వయంతో పనిచేసి పరకాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సేవలను గుర్తిస్తూ దీపావళి పండుగ కానుకగా నూతన వస్త్రాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ఇందులో భాగంగా గీసుగొండ మండలానికి చెందిన క్లస్టర్ ఇన్‌చార్జీలకు సైతం ఎమ్మెల్యే నూతన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అమ్రాబాద్ మండల కేంద్రంలో సీఎం జన్మదిన వేడుకలు



మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 8):

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని,తెలంగాణ అభివృద్ధి పరుగులు తీయాలనీ ఆకాంక్షించారు.

కామారెడ్డిలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరిపిన కాంగ్రెస్ శ్రేణులు




కామారెడ్డి నవంబర్ 08; మీడియా టుడే:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు అధ్యక్షతన కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.ముందుగా పార్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున టపాసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన నాయకులు, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సామాజిక సేవే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజద్, అస్రార్, ముబాషిర్, కన్నయ్య, సత్యం, వాజిద్, నిమ్మ మోహన్ రెడ్డి, కాళ్ల గణేష్, పుట్నాల శ్రీనివాస్ యాదవ్, లడ్డు, గడీల నర్సింలు, సుధాకర్ రెడ్డి, మధు, గోనె శ్రీనివాస్, ఇప్ప శ్రీనివాస్, భూమని బాలరాజ్, పాత దివ్య, సుమ, అన్వర్ అహ్మద్, జావిద్, సిద్దిక్, కైలాస్ లక్ష్మణ్, పుల్లూరి సంతోష్, కిరణ్, ఖదీర్, గంగాధర్, శ్రీధర్, సిరాజ్, జమీల్, నరస గౌడ్, షేరు, చిట్టిబాబు, యూనిస్, మిషన్ రావు, రఫీ, టేక్రియాల్ సందీప్, డేవిడ్, రామ్మోహన్, మలారి, రవి, రాజమనీ ఖదీర్, క్రైఫ్, ప్రభాకర్, పెద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలతో మూసుకుపోయిన రహదారి!

స్కూల్ బస్సులు, వరి కోత యంత్రాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు.

ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలి!



మీడియా టుడే, ములుగు జిల్లా:

ములుగు జిల్లా చిన్నబోయినపల్లి మండలం నుంచి పెద్ద వెంకటాపూర్ వైపు వెళ్లే రహదారి చెట్ల కొమ్మలతో పూర్తిగా కప్పుకుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్లు, కొమ్మలు రోడ్డుపైకి విస్తరించడంతో ఎదురుగా వచ్చే వాహనాలకు దారి ఇవ్వడం కూడా కష్టంగా మారింది.ముఖ్యంగా ఈ మార్గంలో ప్రయాణించే స్కూల్ బస్సులు చెట్ల కొమ్మలు తగులుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బస్సుల అద్దాలకు కొమ్మలు తగలడంతో అద్దాలు దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వరి కోత మిషన్లు, ఇతర భారీ వ్యవసాయ యంత్రాలు ఈ దారిలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.విద్యార్థులు ప్రయాణించే స్కూల్ బస్సులకు ఇలాంటి పరిస్థితులు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. చిన్న ప్రమాదం జరగకముందే సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.తక్షణమే సర్పంచ్ గారు స్పందించి రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు, రహదారిపైకి వంగిన కొమ్మలను కత్తిరించి రాకపోకలకు అనుకూలంగా మార్గాన్ని శుభ్రం చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పని మీకు నేను ఎందుకు చేయాలి

ఓటుకు రూ.2 వేలు ఇచ్చి గెలిచాను.. అంటూ సర్పంచ్ వ్యాఖ్యలు!

గ్రామ అభివృద్ధి కోసం ప్రశ్నిస్తే డబ్బులు పంచిన విషయాన్ని గుర్తు చేస్తున్నారంటూ గ్రామంలో గుసగుసలు.



నడిగూడెం, నవంబర్ 08 (మీడియా టుడే)-:

ఓటుకు డబ్బులు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను మరిచిపోయారా..? అన్న చర్చ ప్రస్తుతం నడిగూడెం మండలంలోని ఓ గ్రామంలో వినిపిస్తోంది. గ్రామంలో ఎవరైనా సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్‌ను సంప్రదిస్తే.. “నేను ఊరికే పనులు చేయాలా..? ఎన్నికల సమయంలో ఒక్కో ఓటుకు రూ.2 వేల చొప్పున డబ్బులు పంచి గెలిచాను” అంటూ మాట్లాడుతున్నారని గ్రామస్తుల మధ్య గుసగుసలు వినిపిస్తున్నాయి.గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై ప్రజలు సర్పంచ్‌ను ప్రశ్నించినప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారనే ప్రచారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి కూడా వెనుకాడే పరిస్థితి ఏర్పడుతోందని కొందరు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం ప్రధాన బాధ్యత. ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బులు ఇచ్చామనే కారణంతో ప్రజా సేవ నుంచి తప్పించుకోవచ్చా..? అన్న ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.అయితే, సర్పంచ్ నిజంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేశారా..? అనే విషయంపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్ మండల కమిటీలో కొమ్మాల గ్రామానికి మూడు కీలక పదవులు

పార్టీ పదవులు పొందిన నాయకులకు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో ఘన సన్మానం



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీలో కొమ్మాల గ్రామానికి చెందిన ముగ్గురు నాయకులకు కీలక పదవులు దక్కాయి.మండల పార్టీ కార్యదర్శిగా జల్లల రవి, కార్యవర్గ సభ్యులుగా గడ్డమీది రమేష్, గీసుకొండ మండల ఎస్సీ సెల్ కమిటీ కోశాధికారిగా కుర్రి రమేష్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పదవులు పొందిన నాయకులకు కొమ్మాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా పదవులు పొందిన ముగ్గురు నాయకులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మనపెల్లి శ్రీనివాస్, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్



నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం మీడియా టుడే నవంబర్ 08, 2026

దిలావర్‌పూర్ మండలం న్యూలోలం గ్రామంలో ఆదివారం నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్ పాల్గొని, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడి గృహంలో దీపాలు వెలిగించి దీపావళి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొంతింటిలో లబ్ధిదారులు దీపావళి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, జిల్లాలోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి అందించేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను ప్రభుత్వం నిజం చేస్తోందని అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారు మాట్లాడుతూ, తమ ఇంట్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్‌కు, సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణారాణి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, లబ్ధిదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కళాకారుడి అద్భుత సృజన

పెసరపప్పుతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రం

వినూత్న కళతో ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



గజ్వేల్:నవంబర్ 08(మీడియా టూ డే

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు రామకోటి రామరాజు పెసరపప్పుతో ముఖ్యమంత్రి చిత్రపటాన్ని అద్భుతంగా రూపొందించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక్కో పెసరగింజను ఎంతో ఓర్పు, ఏకాగ్రతతో అమర్చి రూపొందించిన ఈ చిత్రపటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ పండుగ పార్వదినాలలో, స్వాతంత్ర యోధుల చిత్రాలను, భగవంతుని చిత్రాలను గత 30ఏళ్ళ నుండి ఎన్నో చిత్రిస్తున్నట్టు తెలిపారు. ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పప్పు గింజలతో అద్భుత చిత్రాన్ని రూపొందించిన రామరాజు కళాప్రతిభను పలువురు అభినందించారు.


చీకటాయిపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన లబ్ధిదారుల ఇంట్లో దీపావళి సంబరాలు



తొర్రూరు,నవంబర్ 8(మీడియా టుడే)

మండల కేంద్రంలోని చీకటాయపాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళికార్యక్రమంలో భాగంగా, మామిడాల యశస్వినిరెడ్డి గౌరవ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చీకటాయపాలెం గ్రామం లోని ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి సందర్శించి లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లలో దీపాలు వెలిగిస్తూ, కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పానికి ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచింది. అని అన్నారు.ఇల్లు ఒక చిరునామా మాత్రమే కాదు ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, ఆనందానికి ప్రతీక!ప్రతి ఇందిరమ్మ ఇంట్లో సంతోషాల వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం ఆనందంగా పండుగ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పొడకంటి సరస్వతి –శేఖర్ మరియు వార్డు సభ్యులు కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



నవంబర్ 8 : మీడియా టుడే, హాలియా టౌన్ నల్లగొండ జిల్లా బ్యూరో

హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు, వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్ గారు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి గారు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,యువ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

కోస్గిలో రూ.6.6 కోట్లతో నిర్మించిన సర్ సివి రామన్

సైన్స్ మ్యూజియం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

106 ఇంటరాక్టివ్ సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థులకు ప్రయోగాత్మక విజ్ఞానాన్ని అందించే కేంద్రం.

-బి.ఎం. బిర్లా సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రామీణ విద్యార్థుల కోసం ప్రత్యేక రూపకల్పన.

--విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించడమే లక్ష్యం.







నారాయణపేట జిల్లా, నవంబర్ 8, మీడియా టుడే ప్రతినిధి

కోస్గి పట్టణంలో రూ.6.6 కోట్ల వ్యయంతో నిర్మించిన సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని చేరువ చేయడంతో పాటు, వారిలో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ప్రియాంక స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి సైన్స్ మ్యూజియంలోకి వెళ్ళి సర్ సి వి రామన్ విగ్రహానికి నివాళులు అర్పించి మ్యూజియంలోని వివిధ గ్యాలరీలను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన విజ్ఞాన శాస్త్ర పరికరాలు, నమూనాలు, ఇంటరాక్టివ్ ప్రదర్శనలను పరిశీలించారు. వాటి పనితీరు, ప్రత్యేకతలు, విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను జిల్లా సైన్స్ అధికారి విజయ్ కుమార్, అలాగే కోస్గి పట్టణంలోని బహార్ పేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ముఖ్యమంత్రికి వివరించారు.

రూ.6.6 కోట్లతో అత్యాధునిక సైన్స్ మ్యూజియం

హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బి.ఎం. బిర్లా ఆర్కియాలజికల్, ఆస్ట్రోనామికల్ అండ్ సైంటిఫిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (బి.ఎం. బిర్లా సైన్స్ సెంటర్) ఆధ్వర్యంలో మొత్తం రూ.6.6 కోట్ల వ్యయంతో ఈ సైన్స్ మ్యూజియాన్ని రూపొందించారు. ఇందులో హ్యాండ్-ఆన్ శాస్త్రీయ పరికరాలు, ప్రత్యేక విజ్ఞాన ప్రదర్శనల ఏర్పాటుకు రూ.2.5 కోట్లు కేటాయించారు.సైన్స్ , టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) విద్యను హైదరాబాద్ వంటి మహానగరాలకే పరిమితం చేయకుండా కొస్గి వంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం అందుబాటులోకి తీసుకురావడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.

106 ఇంటరాక్టివ్ ప్రదర్శనలు.. చేయడం ద్వారా నేర్చుకునే అవకాశం

విద్యార్థులు కేవలం పుస్తకాల్లో చదవడమే కాకుండా, స్వయంగా పరికరాలను పరిశీలించి, వాటి పనితీరును తెలుసుకుంటూ విజ్ఞానాన్ని ఆచరణాత్మకంగా నేర్చుకునేలా 'లెర్నింగ్ బై డూయింగ్' (చేయడం ద్వారా నేర్చుకోవడం) అనే విధానంలో మొత్తం 106 ఇంటరాక్టివ్ సైన్స్ ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

ఫిజిక్స్ అండ్ ఫన్ సైన్స్ గ్యాలరీ

ఈ విభాగంలో శక్తి నిత్యత్వ నియమం, ఆప్టికల్ ఇల్యూషన్స్, ఇన్ఫినిటీ మిర్రర్స్, మెకానిక్స్, డైనమిక్స్, ద్రవాల గమనానికి సంబంధించిన శాస్త్రీయ సూత్రాలను ప్రత్యక్షంగా తెలుసుకునే విధంగా పరికరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా భౌతిక శాస్త్రంలోని క్లిష్టమైన అంశాలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవచ్చు.

బయాలజీ అండ్ లైఫ్ సైన్సెస్ గ్యాలరీ

జీవశాస్త్రంపై అవగాహన పెంపొందించేందుకు మొక్కలు, జంతువుల కణ నిర్మాణం, త్రిమితీయ(త్రీడీ) డీఎన్ఏ నమూనా, మానవ శరీరంలోని వివిధ అవయవ వ్యవస్థలు, పిండ అభివృద్ధి దశలను వివరించే నమూనాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా జీవుల నిర్మాణం, మానవ శరీర వ్యవస్థల పనితీరును విద్యార్థులు దృశ్యరూపంలో తెలుసుకోవచ్చు.

మ్యాథమెటిక్స్ గ్యాలరీ

గణితశాస్త్రాన్ని ఆసక్తికరంగా నేర్చుకునేందుకు పైథాగరస్ సిద్ధాంతం, సంభావ్యతను వివరించే గాల్టన్ బోర్డు, వివిధ జ్యామితీయ పజిల్స్‌ను ఏర్పాటు చేశారు. గణితంలోని సూత్రాలను ప్రయోగాత్మకంగా అర్థం చేసుకునేందుకు ఈ విభాగం ఉపయోగపడుతుంది.

ఆస్ట్రానమీ (ఖగోళ శాస్త్రం) గ్యాలరీ

సౌర కుటుంబంలోని గ్రహాలు, వాటి నిర్మాణం, గమనాలను వివరించే త్రిమితీయ నమూనాలతో పాటు కెప్లర్ గ్రహగమన సూత్రాలకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అంతరిక్షం, గ్రహాలు, ఖగోళ శాస్త్రంపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు ఈ విభాగం దోహదపడుతుంది.

ప్రముఖ శాస్త్రవేత్తల విగ్రహాలు.. డిజిటల్ టచ్‌స్క్రీన్లు

విజ్ఞాన శాస్త్ర రంగానికి విశేష సేవలందించిన సర్ సి.వి. రామన్, ఆర్యభట్ట, జె.సి. బోస్, ఐజాక్ న్యూటన్, శ్రీనివాస రామానుజన్ వంటి ప్రముఖ శాస్త్రవేత్తల కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేశారు. వారి జీవిత విశేషాలు, పరిశోధనలు, శాస్త్రీయ ఆవిష్కరణలను వివరించే సమాచార పలకలతో పాటు, మరింత లోతైన విజ్ఞానాన్ని అందించే డిజిటల్ వీడియో టచ్‌స్క్రీన్లను కూడా అందుబాటులో ఉంచారు.

గ్రామీణ విద్యార్థులకు విజ్ఞాన భాండాగారం సైన్స్ మ్యూజియం

ఈ సైన్స్ మ్యూజియం విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని శాస్త్రీయ సిద్ధాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రయోగాల ద్వారా అర్థం చేసుకునే అరుదైన అవకాశాన్ని కల్పిస్తుంది. విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం, విమర్శనాత్మక ఆలోచన, విశ్లేషణ సామర్థ్యం, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు పరిశోధనలు, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని కలిగించనుంది.పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ మ్యూజియాన్ని సందర్శించడం ద్వారా ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విజ్ఞాన వనరులను చేరువ చేయడం ద్వారా భావి శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులుగా ఎదిగేందుకు ఈ మ్యూజియం ప్రేరణగా నిలవనుంది.సర్ సి.వి. రామన్ స్ఫూర్తితో విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తూ, విజ్ఞానాన్ని అనుభవపూర్వకంగా నేర్చుకునే సంస్కృతిని ప్రోత్సహించే దిశగా కొస్గి సైన్స్ మ్యూజియం ఒక ప్రత్యేక విజ్ఞాన కేంద్రంగా నిలవనుంది.ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, ఆర్జేడీ సోమి రెడ్డి,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్పీ డాక్టర్ వినీత్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,బిర్లా సైన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మృత్యుంజయ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగుల పల్లి నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి భాను ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో ఆనందం

సొంతింటిలో దీపావళి వేడుకలు నిర్వహించడం సంతోషదాయకం: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా బాసర మండలం
మీడియా టుడే జిల్లా ప్రతినిధి నవంబర్ 08, 2026

బాసర మండలం లాబ్డి గ్రామంలో ఘనంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు.ఆదివారం బాసర మండలం లాబ్డి గ్రామంలో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు తోకలవాడ్ అనూష బాయి--నర్సింగ్ కుటుంబంతో కలిసి వారి నూతన గృహంలో దీపావళి వేడుకలు జరుపుకున్నారు.లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇంటి నిర్మాణ వివరాలు, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. మిఠాయిలు, పిల్లలకు టపాసులు, నోటుపుస్తకాలు అందజేసి చక్కగా చదువుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లాబ్డి గ్రామం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. ఇతర గ్రామాలకు ఈ గ్రామం ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలో విశేష పురోగతికి కృషి చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులను అభినందించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద కుటుంబాల్లో సొంతింటి ఆనందం వెల్లివిరుస్తోందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. లబ్ధిదారుల ఇంట్లో వారితో కలిసి దీపావళి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారు అనూష బాయి మాట్లాడుతూ.. సొంతింటిలో దీపావళి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తమ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ స్వయంగా తమ ఇంటికి వచ్చి పండుగలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు.అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన కలెక్టర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాబ్ కార్డులు కలిగిన గ్రామస్తులంతా వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఎంపీవో గంగాసింగ్, సర్పంచ్ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మార్క్సిజం స్ఫూర్తితో విజయవంతమైన అక్టోబర్ విప్లవం

ప్రపంచ గమనాన్ని మార్చింది -సోషలిస్టు రాజ్య స్థాపన కోసం అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో పోరాడాలి

ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి పిలుపు



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

1917లో రష్యాలో మార్క్సిజం స్ఫూర్తితో విజయవంతమైన అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్ర గతిని మార్చిందని, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక వర్గాలకు నూతన దిశానిర్దేశం చేసిందని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి అన్నారు. అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో సోషలిస్టు రాజ్య స్థాపన కోసం ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 7న వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలో ఎంసిపిఐ(యు) వరంగల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం భారీగా కాగడాల ప్రదర్శన చేపట్టారు. అనంతరం డివిజన్ కార్యదర్శి మంద రవి అధ్యక్షతన జరిగిన సభలో గోనె కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1905 నుంచి రష్యాలో జార్ చక్రవర్తుల ఫ్యూడల్ పాలన, దోపిడీ,అణచివేతలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పోరాటాలు సాగించారని వివరించారు. మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా లక్షలాది మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ప్రజల్లో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరిందన్నారు. 1917 ఫిబ్రవరి విప్లవంతో జార్ చక్రవర్తుల పాలన అంతమైనప్పటికీ, అధికారంలోకి వచ్చిన పాలకులు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు.వ్లాదిమిర్ లెనిన్ నాయకత్వంలోని బోల్షెవిక్ పార్టీ శాంతి, రొట్టె, భూమి నినాదాలతో ప్రజలను సమీకరించి అక్టోబర్ విప్లవానికి నాయకత్వం వహించిందన్నారు. 1917 అక్టోబర్ 25న అప్పటి రష్యన్ క్యాలెండర్ ప్రకారం జరిగిన విప్లవం, ప్రస్తుత క్యాలెండర్ ప్రకారం నవంబర్ 7న నమోదైందని తెలిపారు. ఈ విప్లవం ప్రపంచవ్యాప్తంగా కార్మిక, సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చి కొత్త రాజకీయ శకానికి నాంది పలికిందన్నారు.ప్రస్తుత భారతదేశ రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో కమ్యూనిస్టు, వామపక్ష, ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని, కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి కనకం సంధ్య, మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్, జిల్లా కమిటీ సభ్యులు సోమిడ్డి రవి, ఉడత గణేష్, బిక్షపతి, ఎండి కాలియా, గజ్జల రాజు, మంద రాజు, గ్రామ కార్యదర్శి పులిచేరు సుధాకర్, కమిటీ సభ్యులు ఈక యమున, మరాఠీ కుమారస్వామి, శాంతమ్మ, వెంకటమ్మ, ఎండి ఫక్రుద్దీన్, మాధవి, రేష్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండలఅధికారులకు అజయ్ తండగ్రామప్రజలకుదీపావళి పండుగ శుభాకాంక్షలు

అజయ్.తండగ్రామపంచాయతీ సర్పంచ్ తేజావాత్ శివాజీ



నేలకొండపల్లి నవంబర్ 8 మీడియా టుడే ప్రతినిధి

తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆశీస్సులతో రాష్ట్ర రెవిన్యూగృహనిర్మాణసమాచార శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో అజయ్ తండ గ్రామములో తేజావత్ పార్వతి-సుమన్ లు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిలో ఆదివారంగ్రామ పంచాయతీసర్పంచ్ తేజావత్ శివాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తేజావత్ నరేష్. వార్డు నెంబర్లు రామ్మోహన్ రావు, భాష, శారద, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడి, పీకమ్మ, బాలాజీ, గ్రామ దీపిక కవిత, గ్రామ పెద్దలు సక్రు మశ్చా, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని టపాసులు తారాజువ్వలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. వారు ఇచ్చిన చిన్నపాటి విందుని స్వీకరించి దంపతులను ఆశీర్వదించారు .

మీడియా టుడే

సోమవారం,నవంబర్ 9, 2026

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు

- బోంద్రాట్, భోసి గ్రామాల్లో నిర్వహించిన

'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం

తానూర్ నవంబర్ 08 మీడియా టుడే జిల్లా స్టాఫర్

తానూర్ మండలంలోని బోంద్రాట్, భోసి గ్రామాల్లో ఆదివారం 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల వద్ద దీపావళి వేడుకలు నిర్వహించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఓ, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనడం గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్ప చెబుతూ

వివోఏలనే ఇంచార్జ్ లుగా నియమించాలి జ×ఖ డిమాండ్

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
జి నాగరాజు (నవంబర్ 08)



ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పచెబుతూ వివోఏలనే ఇంచార్జ్ లుగా నియమించాలని సిఐటీయు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటీయు జిల్లా కార్యాలయంలో ఐకేపీ వివోఏలు ఏర్పాటుచేసిన ఆఫీస్ బేరర్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వివోఏ లను ఇంచార్జ్ లుగా ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ గద్వాల జిల్లాలో మాత్రం స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు వాళ్ళ అనుచరులకు బాధ్యతలు అప్పగిస్తున్నారని విమర్శించారు.కొనుగోలు కేంద్రాల వద్ద జరిగిన తప్పిదాలకు మాత్రం వివోఏ లను బాధ్యులను చేసి వారిపై చర్యలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొంతమంది సీసీలు జిల్లాలోని వివోఏల గ్రేడింగ్ లను ఉద్దేశపూర్వకంగా పోగొట్టి, ప్రభుత్వం ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని సైతం అందకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష రూపాయలు ఆదాయం ఉన్న గ్రామ సంఘాల నుండి వివోఏ లకు అదనంగా 3000 రూపాయలు ఇవ్వాలన్న ఉత్తర్వులు ఉన్నప్పటికీ, జిల్లాలో అమలు పరచకుండా స్థానికంగా ఉన్న అధికార యంత్రాంగం అడ్డుకుంటున్నారని విమర్శించారు.తక్షణమే వివోఏ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని, లేని పక్షంలో దశల వారి ఆందోళనకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం(సిఐటీయూ అనుబంధం)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డ్యాం అంజి,సంఘాల తిమ్మప్ప, గౌరవ అధ్యక్షుడు వెంకట్రామయ్య ఉపాధ్యక్షులు సరస్వతి తిరుమలేష్,సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, జయమ్మ పాల్గొన్నారు.

నేలకొండపల్లిలోఘనంగా
సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

స్వీట్లుపంపిణీచేసినమండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కొడాలి

నేలకొండపల్లి నవంబర్ 8
మీడియా టుడే ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నేలకొండపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం కొడాలి గోవిందరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలిచే అనేక సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తోందని తెలిపారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి ప్రజాసంక్షేమకార్యక్రమాలతో పేద,మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రజలసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, మైసా శంకర్, జెర్రిపోతుల సత్యనారాయణ, రాయపూడి నవీన్, జెర్రిపోతుల అంజనీ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, షేక్ సుబాన్, పసుపులేటి ఉపేందర్, రెడ్డిమళ్ల బాబురెడ్డి, పొట్టపింజర రవి, దోసపాటి శేఖర్, కోడిరెక్క వినోద్, గొలుసు పవన్, రాంబాబు, కైలాసపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రోస్టర్‌పై భైంసాలో కీలక సమావేశం

- భైంసాలో బుద్ధ అంబేడ్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం

భైంసా నవంబర్ 08 మీడియా టుడే
జిల్లా స్టాఫర్



భైంసా పట్టణంలోని స్థానిక బుద్ధ విహార్‌లో ఆదివారం బుద్ధ అంబేడ్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానంపై భవిష్యత్తులో అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, బౌద్ధ సంఘాల సభ్యులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానానికి సంబంధించి తమ తమ అభిప్రాయాలను, సూచనలను సభ్యులు సమావేశంలో వెల్లడించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణ, అనుసరించాల్సిన ప్రణాళికలపై పరస్పరం చర్చించి అభిప్రాయాలను పంచుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు ఒకే వేదికపై సమావేశమై తమ అభిప్రాయాలను వెల్లడించడం ప్రాధాన్యత సంతరించుకుంది. సమావేశానికి హాజరై తమ విలువైన సూచనలు, అభిప్రాయాలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆపదలో ఉన్న మెకానిక్ కుటుంబానికి
చిలుకూరు ప్రెస్ క్లబ్ చేయూత

మానవత్వమే ప్రధాన లక్ష్యంగా సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రెస్ క్లబ్ ప్రాధాన్యం

అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ చొరవతో రూ.3 వేల విలువైన నిత్యావసర సరుకుల పంపిణీ

చిలుకూరు నవంబర్ 08(మీడియా టుడే):



ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సమాజ సేవలో జర్నలిస్టులు ముందుండాలని చిలుకూరు మండల ప్రెస్ క్లబ్ నిరూపించింది. బైక్ ప్రమాదంలో గాయపడి గత రెండు నెలలుగా పనికి వెళ్లలేక జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిలుకూరు మండలానికి చెందిన బైక్ మెకానిక్ మొగల్ నయీంపాషా కుటుంబానికి ప్రెస్ క్లబ్ సభ్యులు చేయూత అందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ చొరవతో రూ.3 వేల విలువైన నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను కుటుంబ సభ్యులకు అందజేశారు.ప్రమాదం కారణంగా వృత్తికి దూరమై కుటుంబ పోషణ భారంగా మారిన నయీంపాషా పరిస్థితిని గుర్తించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ తోటి జర్నలిస్టులతో చర్చించి సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారంతో నిత్యావసర సరుకులను సమకూర్చి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ మాట్లాడుతూ జర్నలిస్టులు కేవలం వార్తల సేకరణ, ప్రచురణకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న సమస్యలను గుర్తించి, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సహాయం అందేవిధంగా చూస్తామని తెలిపారు. సమాజంలో సేవాభావం, మానవత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు.ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి నిత్యావసర సరుకులు అందించిన చిలుకూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులకు మొగల్ నయీంపాషా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ (ప్రజావాణి), నూకపంగు వీరబాబు (నినాదం), కందుకూరి వంశీకృష్ణ (జనం సాక్షి), అమరగాని కృష్ణ గౌడ్ (మీడియా టుడే), గవిని ఆంజనేయులు (మన దీపం), బొలిశెట్టి నాగేంద్రబాబు (అక్షిత న్యూస్), కందుకూరి కృష్ణమూర్తి (విజన్ ఆంధ్ర), లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ), ఐనుద్దీన్ (జనం న్యూస్), న్యాయవాది కన్నం సాహెబ్, బీఆర్ఎస్ నాయకులు షేక్ పాషా, మసీదు కమిటీ అధ్యక్షులు యూసఫ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

"కొత్తపెల్లిలో ఆశ్రమ భూముల వివాదం"

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 08 :



కొత్తపెల్లి పట్టణ కేంద్రంలోని ఆశ్రమ భూముల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. గతంలో ఆశ్రమానికి చెందిన భూములపై కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కన్నేశారంటూ వరుస కథనాలు ప్రచురితం కావడంతో వెనక్కి తగ్గినట్లు కనిపించిన వ్యవహారం తాజాగా మరోసారి వివాదాస్పదంగా మారింది. ఆశ్రమ భూములను అక్రమంగా లీజుకు ఇచ్చారంటూ వెలిచాల గ్రామానికి చెందిన సిరిపురం మల్లేశం కొత్తపెల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. కొత్తపెల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 273లో నాలుగు ఎకరాలు, 278లో మరో నాలుగు ఎకరాల భూమి ఆశ్రమానికి సంబంధించినదిగా తెలిపారు. 1950లో శ్రీరామాలయాన్ని నిర్మించి, 1970 వరకు స్వామివారి ఆధ్వర్యంలో ఆశ్రమ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు, భక్తులు కలిసి ఆశ్రమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఆశ్రమ నిర్వహణ కోసం శ్రీ సచ్చిదానంద ఆశ్రమ భక్తి సమాజం కమిటీని రిజిస్ట్రేషన్ నంబర్ 559/1986 ప్రకారం ఏర్పాటు చేసినట్లు, చైర్మన్‌ను ఎన్నుకొని నేటికీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే ఆశ్రమ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్న నరహరి నారాయణరెడ్డి, బండ కిషన్‌రెడ్డి, బండ గోపాల్‌రెడ్డి, భోగ సుదర్శన్‌లతో కలిసి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆలయానికి సంబంధించిన 15 గుంటల భూమిని పోతిరెడ్డి ఫాతిమారెడ్డి తదితరులకు రూ.98 లక్షలు తీసుకొని అక్రమంగా లీజు పత్రం రాసిచ్చినట్లు సిరిపురం మల్లేశం ఆరోపించారు

ఇందిరమ్మ ఇళ్ల నుంచి సన్నబియ్యం వరకు
ప్రజలకు అండగా కాంగ్రెస్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు.. గొల్లపల్లి సర్పంచ్ కాశమైన మహేష్

జగదేవ్‌పూర్: మీడియా టుడే, నవంబర్ 8:




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను అమలు చేస్తోందని జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కాశమైన మహేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇళు , అర్హులకు కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.గతంలో ఏ ప్రభుత్వ హయాంలో గ్రామాలకు అభివృద్ధి జరిగిందో ప్రజలకు స్పష్టంగా గుర్తుందని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడమే తమ లక్ష్యమని, అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ అని సర్పంచ్ కాశమైన మహేష్ పేర్కొన్నారు.

పేదల ఇంట వెలుగులు

చిగురుమామిడిలో "మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి

" వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 08



: ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంట మంత్రి దీపావళి సంబరాలు....లోకిని స్వప్న నరేష్ ఇంటి వద్ద మంత్రి పొన్నం సందడి ..ప్రభుత్వ పథకాల ఫలాలను పంచుకున్న మంత్రి...చిగురుమామిడిలో ఘనంగా "మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" వేడుకలు.నిరుపేద కుటుంబంలో మంత్రి రాకతో పండగ సంబరం... ఇందిరమ్మ ఇంటి వద్ద దీపావళి వేడుకలు జరుపుకున్న పొన్నం ప్రభాకర్

మెగా రైతు మేళాను సందర్శించిన
గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి


గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
జి నాగరాజు (నవంబర్ 08)




కొడంగల్ నియోజక వర్గంలోని దౌల్తాబాద్ మండలం హకీంపేటలో మూడు రోజుల పాటు నిర్వహించే మెగా రైతు మేళాను గద్వాల్ ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శించడం జరిగింది మెగా రైతు మేళాలో నిర్వహించిన స్టాల్స్ ను సందర్శించి రైతులకు ఉపయోగకరమైన పరికరాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృ త్వంలో రైతుల సంక్షేమం కోసం మెగా రైతు మేళాను ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగకరమైన పరికరాలను ట్రాక్టర్లను, ఆధునికమైన పరికరాలను ఏర్పాటు చేసి సులభమైన పద్ధతి లో రైతులు వ్యవసాయం చేసే విధంగా పరికరాలను తయారు చేసిన పరికరాలను పరిశీలించి సందర్శించడం జరిగిందన్నారు.దేశంలో 80% శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధార పడి జీవిస్తున్నందున ప్రభుత్వా లు రైతులకు ఎంతో ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉంద న్నారు.రైతులుప్రతిభావంతులని, ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినప్పటికీ ఎంతో కష్టపడి వివిధ పంటలు సాగు చేయడం అభినందనీయమన్నారు. రైతులు డ్రోన్స్ ను వినియో గించుకోవాలని,రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాల న్నారు.ఆయిల్ పామ్ పంటకు మంచి డిమాండ్ ఉన్నందున ఉమ్మడి జిల్లాలోనే రైతులు అత్యధిక ఎకరాల్లో సాగు చేశార ని కొనియాడారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెరిగేలా ఆవులు,గేదెల పెంపకం చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకలు పెంచే వారికి ప్రయోజనం చేకూరేలా బీమా పథకాన్ని ప్రవేశపెట్టినందున సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు బండ్ల రాజశేఖర్ రెడ్డి, సత్య రెడ్డి, విక్రమ్ సింహరెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ భగవంతు, నాయకులు రాధాకృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, మైలగడ్డ చంద్రశేఖర్, నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దీపాల వెలుగుల్లో దీపావళి సంబరాలు!

ఇళ్లలో దీపాలు వెలిగించి ఆనందోత్సాహాల మధ్య పండుగ వేడుకలు..





మీడియా టుడే, ఏటూరునాగారం:

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో దీపావళి పండుగ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు తమ ఇళ్లను దీపాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఇంటి ముందు దీపాలు వెలిగిస్తూ వెలుగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు.చిన్నారులు, మహిళలు, యువత ఎంతో ఉత్సాహంగా దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. దీపాల కాంతులతో ఇళ్లు, వీధులు కళకళలాడాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ప్రజలు ఆకాంక్షించారు.దీపాల వెలుగులు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాయి.. దీపావళి వేడుకలు ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.

ఇందిరమ్మ ఇంట్లో తొలి దీపావళి సంబరాలు

వెంకటమ్మ కుటుంబంతో వేడుకల్లో పాల్గొన్న ఎంపీ మల్లు రవి

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే కసిరెడ్డి

జిల్లాలో 2,802 ఇళ్ల నిర్మాణాలు పూర్తి: కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 08



పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతోందని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు వెంకటమ్మ కుటుంబంతో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ పాల్గొని కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సొంత ఇల్లు పేద కుటుంబాలకు భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పిస్తుందని, ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గుడిసెల్లో నివసించే నిరుపేదలకు ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులెవరూ ఎవరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, పథకం పారదర్శకంగా అమలవుతోందని పేర్కొన్నారు.కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 2,802 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. రెండో విడతలో మరింతమంది అర్హులకు ఇళ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ కమిటీలు పర్యవేక్షించాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, గృహ నిర్మాణ సంస్థ అధికారులు, మున్సిపల్ కమిషనర్ అహ్మద్, ఎంపీడీవో యాదయ్య, తహసీల్దార్, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి..
ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 08)



గద్వాల పట్టణంలోని కొత్త బస్టాండ్ దగ్గర గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు 108 సమాచారం అందించారు.వెంటనే స్పందించిన 108 సిబ్బంది సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడి వివరాలు తెలియకపోవడంతో అతడిని ఎవరైనా గుర్తించినట్లయితే గద్వాల పట్టణ ఎస్ఐ ఎం. శ్రీనివాస్‌ను ఫోన్ నెంబర్ 8712670297 సంప్రదించాలని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు,బంధువులు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

అరుదైన ఘనత సాధించిన మండల వాసి

-దక్షిణాసియా పారా త్రోబాల్ పోటీలకు భూపతిపూర్ యువకుడు

రాయికల్-మీడియా టుడే-నవంబర్ 8:



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన కోమటిరెడ్డి రవిష్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.శ్రీలంకలోని ప్రసిద్ధ రత్నాల నగరం రత్నపుర వేదికగా నవంబర్ 19, 20న నిర్వహించనున్న 2వ సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ పోటీల్లో ఆయన భారత జట్టు తరఫున పాల్గొననున్నారు.శారీరక వైకల్యాన్ని అధిగమించి క్రీడారంగంలో తన ప్రతిభను చాటుకుంటూ అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం విశేషం. ఒకప్పుడు ప్రమాదం కారణంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కోల్పోయినప్పటికీ, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా మొక్కవోని దీక్షతో ముందుకు సాగారు. ఎదురైన కష్టాలను అధిగమిస్తూ క్రీడారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, నేడు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదిగారు. ఒకవైపు వ్యాయామ ఉపాధ్యాయుడిగా విద్యార్థులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సన్నద్ధం చేస్తూ, మరోవైపు స్వయంగా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎదిగి భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధమవుతున్నారు. భూపతిపూర్ గ్రామం నుంచి అంతర్జాతీయ క్రీడా వేదిక వరకు ఆయన సాగిస్తున్న ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు రవిష్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ పోటీల్లో విజయం సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

రాయికల్-మీడియా టుడే-నవంబర్ 8:



రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి... సంక్షేమ అభివృద్ధి రంగాలలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ముఖ్యమంత్రి నిలబెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ రవీందర్ రావు, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు మరిపెల్లి శ్రీనివాస్, తంగెళ్ల రామేష్, ఏనుగు మల్లారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గుజ్జుల మోహన్ రెడ్డి, సర్పంచులు నీరటి శ్రీనివాస్, బెజ్జంకి మోహన్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కోఅప్షన్ ఇర్ఫాన్, నాయకులు మోర హన్మండ్లు, వాసం రాజేందర్, గంగారెడ్డి, బాపురపు నర్సయ్య, అల్లే పురుషోత్తం, కొట్టూరి రవిందర్, మ్యాకల కాంతారావు, అచ్యుత రావు, రాజేశం, సామల్ల వేణు, గన్నె రాజిరెడ్డి, మచ్చ శేఖర్, గట్టుపల్లి నరేష్, లక్ష్మీనారాయణ, మున్ను భూమేష్, జలపతి, అనుపురం శ్రీనివాస్, బొద్దుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నడిచే నారాయణుడు చిన్నజీయర్ స్వామిజీ

సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మచైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి



రాయికల్: మీడియా టుడే: నవంబర్ 08: రాయికల్ మండలం ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమంలో జగదాచార్యులు విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవక్తకాచార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి (జన్మదినము) తిరునక్షత్రం సందర్భంగా గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, విడిసి చైర్మన్ వెల్మల ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామల్ల వేణు, ఓరగంటి లస్మయ్య లను వికాస తరంగిణి పక్షాన వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా వృద్దులను గౌరవంతో సన్మానించి పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ చిన్న జీయర్ స్వామి అజ్ఞానమనే చీకట్లను తొలగించడానికి దీపావళి పవిత్ర పండుగ రోజు అవతరించిన నడిచే నారాయణులని, అపర రామానుజులని, సాక్షాత్తు రామచంద్ర ప్రభువని మోక్ష ప్రదాత అని అన్నారు. వారి 70,వ సప్తతి తిరునక్షత్రం జరుపుకునే అవకాశం లభించడం మనందరి భాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో వృద్దులు, ఆశ్రమ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏర్పాటులో సందిగ్ధం.. (మొదటిపేజీ తరువాయి)

అరబ్ పార్టీలతో చిక్కులు..

అరబ్ పార్టీల మద్దతుతో ముందుకు వెళ్లడం ప్రస్తుతం అక్కడి ప్రధాన పార్టీల ముందున్న సులువైన మార్గం. అయితే, సంప్రదాయ వాదిగా పేరున్న అవిగ్డోర్ లిబర్‌మన్ సారథ్యంలోని ఇజ్రాయెల్ బెయిటినూ మాత్రం అరబ్ పార్టీలతో జట్టు కట్టే ప్రతిపాదనను ఎప్పటి నుంచో వ్యతిరేకిస్తున్నారు. దీంతో, అరబ్ పార్టీల దన్నుతో ప్రభుత్వం ఏర్పడినా ఎంతకాలం మనగలదో చెప్పలేని పరిస్థితి ఉందనేది కొందరి వాదన.అరబ్ పార్టీలు బయట నుంచే మద్దతు ఇస్తే ప్రభుత్వ ఏర్పాటుకు సంప్రదాయవాదుల నుంచి వ్యతిరేకత తగ్గవచ్చనేది కొందరి విశ్లేషకుల అభిప్రాయం. అయినప్పటికీ, నెతన్యాహు నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అరబ్ పార్టీలపై ఆధారపడే ప్రభుత్వంతో దేశభద్రతకే ముప్పని ఇప్పటికే నెతన్యాహు పలుమార్లు హెచ్చరించారు.

చివరి ఆప్షన్..

ప్రభుత్వ ఏర్పాటుకు ఐసెన్‌కోట్ ముందున్న చివరి మార్గం అల్ట్రా ఆర్థొడాక్స్ పార్టీలతో జట్టుకట్టడమేనని కొందరు చెప్పే మాట. యూటీజే పార్టీకి ప్రస్తుతం 7 చట్టసభ సభ్యులు ఉన్నారు. ప్రధాన పక్షాల్లో ఏ ఒక్కదానికే మద్దతు ఇచ్చే ఉద్దేశం తమకు లేదని యూటీజే గతంలో పేర్కొంది. సంప్రదాయవాద వర్గంలో అతివాదులుగా పేరున్న యూటీజే ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రతిఒక్కరికీ మిలిటరీ సేవను తప్పనిసరి చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఇతర పార్టీలు మాత్రం కంపల్సరీ మిలిటరీ సర్వీసుకు అనుకూలంగా ప్రచారం చేశాయి. ఐసెన్‌కోట్‌కు యూటీజే మద్దతు దక్కినా ప్రభుత్వ ఏర్పాటుకు మరింత మంది సభ్యుల మద్దతు అవసరం. మతపెద్దల అంగీకారం ఉంటే షాస్ పార్టీ నిరభ్యంతరంగా ఐసెన్‌కోట్‌కు మద్దతు తెలిపే అవకాశం ఉందని సమాచారం. అయితే, ఈ వార్తలను షాస్ ఇప్పటికే తోసి పుచ్చింది. తెరవెనుక జరుగుతున్న ప్రయత్నాలపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు తమతో కలిసి రావాలని నెతన్యాహు సారథ్యంలోని లికుడ్ పార్టీ ఐసెన్‌కోట్‌ను కోరే అవకాశాన్నీ కొట్టిపారేయ లేమని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ అంశాలపై ఐసెన్‌కోట్ సానుకూలంగా స్పందించే అవకాశాలు తక్కువని మరికొందరు చెప్పే మాట. నెతన్యాహు సారథ్యంలో పనిచేసే ఉద్దేశం తనకు అస్సలు లేదని ఐసెన్‌కోట్ తేల్చి చెప్పారు. 2023 అక్టోబర్ 7 నాటి హమాస్ దాడుల సమయంలో ఉన్న పాలకులు ప్రజాజీవితం నుంచి తప్పుకోవాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. అయితే, అతివాదులతో సంబంధాలు తెంచుకుని తన సారథ్యంలో పనిచేసేందుకు లికుడ్ పార్టీ సిద్ధమైతే తనకు ఏ అభ్యంతరం లేదని ఐసెన్ కోట్ గతంలో నెతన్యాహుకు ఓ రివర్స్ ఆఫర్ కూడా ఇచ్చారు.

28 రోజుల్లోపు ప్రభుత్వం ఏర్పాటు కాకపోతే..

అధ్యక్షుడు ఇచ్చిన 28 రోజుల గడువును మరో 14 రోజుల పాటు పొడిగించే అవకాశం ఉందని కూడా ఇజ్రాయెల్ రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. అప్పటికీ ఐసెన్‌కోట్ ప్రభుత్వ ఏర్పాటులో విఫలమైతే చివరకు నెతన్యాహుకు అవకాశం దక్కుతుంది. ఆయన కూడా విఫలమైతే మళ్లీ ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది ఆరంభంలో ఈ ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉందనేది కొందరు ఇజ్రాయెలీ విశ్లేషకుల అంచనా.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే.. (మొదటిపేజీ తరువాయి)

'ఆడబిడ్డల్ని ఉన్నత చదువులు చదివించండి. మీరు పడిన కష్టాలు మీ పిల్లలు పడొద్దు. మీ ఆడబిడ్డల్ని ఉన్నత చదువులు చదివిస్తామని నా పుట్టిన రోజున మాట ఇవ్వండి. ఆడబిడ్డల చేతిలో పెత్తనం ఉంటే ఇల్లు ప్రశాంతంగా ఉంటుంది. ఆడబిడ్డలు నేడు పెట్రోల్ బంకులు నడుపుతున్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ భాగస్వాములుగా ఉన్నారు. మహిళా సంఘాలకు రూ.79వేల కోట్ల రుణాలిచ్చాం. మహిళా రుణాలకు రూ.1,900 కోట్ల వడ్డీ చెల్లించాం. ఇంటి పట్టా మహిళలకే ఇచ్చాం. మహాలక్ష్మి పథకానికి ఇప్పటిదాకా రూ.13వేల కోట్లు ఇచ్చాం. ఆటోవాళ్లతో కలిసి నాపై యుద్ధానికి వచ్చారు కానీ.. ఈ పథకం ద్వారా నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాట పట్టింది. ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేసే ప్రసక్తే లేదు. ఏ సీఎం అయినా సన్న బియ్యం ఇచ్చారా? మా ప్రభుత్వం ఇచ్చింది. కేసీఆర్ పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రిపదవి ఇవ్వలేదు. మేమిచ్చాం. 34 నెలల్లో మహిళలకు 79 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం. ఈరోజు 4.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేస్తే.. అందులో ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు 3.5 లక్షల పెన్షన్లు అందుతున్నాయి. సొంత చెల్లెలిని ఇంటి నుంచి బయటకు గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్. పదేళ్లు అధికారం ఇస్తే ఏం చేశారో.. ఏమిచ్చారో ఆయన్ను అడగండి. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే నేను సంతోషంగా ఉంటాను. మీ సంతోషమే నా సంతోషం. మీ ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలి' అని రేవంత్ కోరారు.



పోలాండ్‌లో కాల్పుల ఘటన.. ఆరుగురు మృతి

గన్‌మెన్ ఇంట్లో మరిన్ని మృతదేహాలు



క్రాకోవ్: పోలాండ్‌లో ఓ ఉన్మాది కాల్పులకు తెగించాడు. క్రాకోవ్ నగరంలో ఈ ఘటన జరిగింది. సిటీ సెంటర్‌లోకి గన్‌తో వచ్చిన అతను తన కారు నుంచి జనంపైకి ఫైరింగ్ చేశాడు. సాయుధుడు చేసిన దాడిలో ఆరుగురు మృతిచెందారు. ఓ బ్రిటీష్ పౌరుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. ముగ్గురు పోలాండ్ స్థానికులు ఉన్నారు. మరో ఇద్దర్ని గుర్తించాల్సి ఉన్నది. ఉన్మాది కాల్పుల్లో మొత్తం 16 మంది గాయపడ్డారు. బ్రిటన్, జర్మనీ, ఆస్ట్రియా, పోర్చుగల్, రష్యాకు చెందిన దేశీయులు గాయపడ్డారు. కాల్పులు జరిపిన వ్యక్తిని 25 ఏళ్ల ఉంటాడని భావిస్తున్నారు. మిలిటరీ తరహా దుస్తుల్లో వచ్చిన అతను దాడికి పాల్పడ్డాడు. అటాక్ కోసం మిలిటరీ వెపన్ వాడినట్లు తెలుస్తోంది. తన వాహనంలో మరిన్ని ఆయుధాలు ఉన్నట్లు గుర్తించారు. అనుమానితుడిది రేడికల్ భావజాలం ఉన్నట్లు తెలుస్తోంది. అతివాద ఐడియాలజీతో అతను ప్రేరణ పొందినట్లు పోలాండ్ మంత్రి ఒకరు తెలిపారు. అనుమానితుడి ఇంట్లో సోదాలు చేస్తున్నట్లు పోలాండ్ ప్రధాని డోనాల్డ్ టస్క్ చెప్పారు. అతని రూమ్‌లో మరో ముగ్గురి మృతదేహాలను గుర్తించారు. ఆ మృతులు అతని ఫ్యామిలీ సభ్యులే అని పోలీసులు భావిస్తున్నారు. పోలాండ్‌లో సామూహిక కాల్పుల ఘటనలు జరగడం అత్యంత అరుదు. కానీ క్రాకోవ్‌లోని మెయిన్ మార్కెట్ స్క్వేర్‌లో ఆ ఘటన జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

కళ్లకు సంబంధించి ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే జాగ్రత్త..



చాలామంది కంటి చూపు సమస్యలు ఎదురయ్యే వరకు దాని ఆరోగ్యంపై శ్రద్ధ చూపరు. చూపు మసకబారడం, తలనొప్పి, కళ్లపై ఒత్తిడి, దృష్టిని ఒకచోట నిలపలేకపోవడం వంటి లక్షణాలు కనిపించిన తర్వాతే ఆందోళన చెందుతారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, టీవీలను ఎక్కువసేపు చూడడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. దగ్గరగా ఉన్న వస్తువులపై గంటల తరబడి దృష్టి పెట్టడం వల్ల కంటి కండరాలు నిరంతరం పనిచేయాల్సి వస్తుంది. తెరలను చూస్తున్నప్పుడు కనురెప్పలు తక్కువసార్లు మూయడం వల్ల కళ్లలో తేమ తగ్గి పొడిబారడం, అలసట కలుగుతుంది. ఈ సమస్యలను తగ్గించుకోవడానికి ప్రతి 20 నిమిషాలకు ఒకసారి, 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడాలనే 20-20-20 నియమాన్ని పాటించాలి. మధ్యమధ్యలో విరామం తీసుకోవడంతోపాటు కనురెప్పలను తరచూ మూస్తూ ఉండాలి. అయినప్పటికీ తలనొప్పి, కళ్ల చుట్టూ అసౌకర్యం, దగ్గరగా ఉన్న వస్తువులను చూడడంలో ఇబ్బందులు కొనసాగితే కంటి పరీక్ష చేయించుకోవాలి.

చూపు స్పష్టంగా ఉన్నప్పటికీ సమస్యలు..

ఫోన్‌లో సందేశాలు చదవగలుగుతున్నాం, దూరంగా ఉన్న వస్తువులను చూడగలుగుతున్నాం కదా అని కళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని భావించకూడదు. కొందరికి చూపు స్పష్టంగా ఉన్నప్పటికీ రెండు కళ్ల సమన్వయం లేదా దృష్టిని కేంద్రీకరించడంలో సమస్యలు ఉంటాయి. సమగ్ర కంటి పరీక్ష ద్వారా వీటిని గుర్తించవచ్చు. అలాగే కళ్లద్దాల పవర్ మారినప్పుడు పాత కళ్లద్దాలను ఉపయోగించడం వల్ల చూపు మసకబారడం, తలనొప్పి, కళ్లపై ఒత్తిడి ఏర్పడుతుంది. అయితే ప్రతిసారీ తలనొప్పికి కళ్లద్దాల పవర్ కారణం కాదు. వైద్య పరీక్షలతో అసలు సమస్యను గుర్తించాలి. కళ్లలో దురద లేదా చికాకు ఉన్నప్పుడు పదేపదే రుద్దడం కూడా ప్రమాదకరం. బలంగా రుద్దడం వల్ల కంటి ఉపరితలం దెబ్బతింటుంది. ముఖ్యంగా కార్నియా పలుచబడి ఆకారం మారే కెరటోకోనస్ సమస్య ఉన్నవారికి ఇది మరింత హానికరం. కళ్లలో తరచూ దురద, పొడిబారడం ఉంటే వైద్యులను సంప్రదించాలి.

చుక్కల మందులను వాడితే..

కళ్లలో ఎర్రదనం, పొడిబారడం, చికాకు వంటి సమస్యలకు సొంతంగా కంటి చుక్కల మందులు వాడకూడదు. ముఖ్యంగా వైద్యుల సలహా లేకుండా స్టెరాయిడ్ కలిగిన మందులు ఉపయోగిస్తే కంటిలో ఒత్తిడి పెరగడం, శుక్లాలు ఏర్పడడం, కొన్ని ఇన్ఫెక్షన్లు తీవ్రం కావడం వంటి సమస్యలు వస్తాయి. కళ్లలో నొప్పి, నీరు కారడం, ఎర్రదనం లేదా చూపు మసకబారడం కొనసాగితే వైద్యులను సంప్రదించాలి. అలాగే గ్లాకోమా వంటి కొన్ని కంటి వ్యాధులు ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందుతాయి. అందువల్ల చూపులో మార్పులు కనిపించే వరకు వేచి ఉండకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. వయసు, ఆరోగ్య పరిస్థితులు, కుటుంబంలో కంటి వ్యాధుల చరిత్రను బట్టి పరీక్షల అవసరం మారుతుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు, కుటుంబంలో గ్లాకోమా చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

భయపడొద్దు.. మనం మళ్లీ పుంజుకుంటాం: ట్రంప్



న్యూఢిల్లీ, నవంబర్ 8 :

మిడ్‌టర్మ్ ఎన్నికల ఫలితాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఫలితాలను అమెరికా చరిత్రలో భారీ తిరోగమనంగా అభివర్ణించారు. ఎన్నికల్లో అధికార రిపబ్లికన్లు ఘోర ఓటమి ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ప్రతిపక్ష డెమో క్రాట్లు ఉభయ సభల్లోనూ పైచేయి సాధించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. మిడ్‌టర్మ్ ఎన్నికల మునుపు అమెరికా స్టాక్ మార్కెట్ రాకెట్ స్పీడుతో దూసుకుపోయిందని ట్రంప్ తన పోస్టులో చెప్పుకొచ్చారు. ఫలితాలు వెలువడిన రోజునే 3 ట్రిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయాయని చెప్పారు. 'అయినా భయపడొద్దు. మనం మళ్లీ పుంజుకుంటాము. గతంలో కంటే శక్తిమంతంగా మారుతాము' అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. ఎన్నికల ఫలితాలపై గతంలో కూడా స్పందించిన ట్రంప్ ఇవి తన పాలనపై రెఫరెండం కాదని చెప్పుకునే ప్రయత్నం చేశారు. బాలెట్ పేపర్లపై తన పేరు కనిపించి ఉంటే ఫలితం మరోలా ఉండేదని చెప్పారు. ఇరాన్ యుద్ధం వల్ల మిడ్‌టర్మ్ ఎన్నికల్లో ఓటమి ఎదురైందని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫలితాల అనంతరం చెప్పారు. తమ పార్టీ వాళ్లే కొందరు ప్రత్యర్థులకు ఓటేశారని కూడా అన్నారు. ఎన్నికల మునుపు జరిగిన సర్వేల్లో రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు పాలనలో మార్పులు రావాలని అభిప్రాయపడ్డ వైనం తన దృష్టికి వచ్చిందని చెప్పారు.

హైదరాబాద్‌లో విషాదం..

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య..



హైదరాబాద్,నవంబర్ 8 :

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. బత్తుల మర్రిరెడ్డి కుటుంబం గచ్చిబౌలిలోని గౌలిదొడ్డి జయభేరి నిర్వాణ అపార్ట్‌మెంట్స్‌లో కొంతకాలంగా నివాసం ఉంటోంది. అయితే, ఈరోజు (ఆదివారం) ఇంటి నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటి తలుపులు తెరిచి చూడగా.. ముగ్గురు కుటుంబ సభ్యులు విగతజీవులుగా కనిపించారు. మృతులను బత్తుల మర్రిరెడ్డి (65), ఆయన భార్య బత్తుల భారతి (60), కుమారుడు బత్తుల నిశాంత్ రెడ్డి (38)గా గుర్తించారు. నిశాంత్ రెడ్డి ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పరిశీలించిన అనంతరం పోలీసులు ఉస్మానియా మార్చురీకి తరలించారు. మరోవైపు, ఘటనపై కేసు నమోదు చేసి ముగ్గురి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

అఖిలేశ్ క్షమాపణ చెప్పాకే..

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడాయన ఉనికిని అంగీకరించడం తమ సిద్ధాంతపరమైన విజయమని పేర్కొన్నారు. అయోధ్య తనకు రాజకీయ అంశం కాదన్న ఆయన.. విశ్వాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు. రామభక్తుల మనోభావాలను గౌరవించడం, సాధువుల మార్గదర్శకత్వంలో అయోధ్యను అభివృద్ధి చేయడం తమ ప్రభుత్వ ప్రాధాన్యాలని తెలిపారు. దాదాపు 500 ఏళ్ల పోరాటం, రామభక్తులు, సాధువులు, కరసేవకుల త్యాగాల ఫలితంగానే రామమందిర నిర్మాణం సాధ్యమైందన్నారు.

2029లో బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

యువతను అరాచకవాదులుగా చిత్రీకరించవద్దని, తాము అంబేద్కర్, గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ అధికారాన్ని విమర్శించే హక్కు ఉండాలని స్పష్టం చేశారు. సీజేపీ చేపట్టిన 'జంతర్‌మంతర్ ఎట్ కొచ్చి' కార్యక్రమంలో భాగంగా రాజేంద్ర మైదానంలో ఈ సభను నిర్వహించారు. వివిధ యువజన, సామాజిక, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు నటుడు ప్రకాశ్‌రాజ్ ఈ నిరసనల్లో పాల్గొని.. మెరైన్ డ్రైవ్ నుంచి రాజేంద్ర మైదానం వరకు నిరసన ర్యాలీకి నాయకత్వం వహించారు.

వ్యాన్ ఢీకొని ఇద్దరు యువకుల మృతి

సూర్యాపేట, నవంబర్ 8:

జిల్లాలోని కోదాడ పరిధిలో ఓ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ వ్యాన్.. బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే.. పోలీసుల వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాలోని కోదాడ పరిధిలో తుమ్మర గ్రామం వద్ద ఓ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు వ్యాన్.. అటుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలై.. అక్కడికక్కడే మృతి చెందారు. గమనించిన వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు.

బంగారం కొంటున్నారా?

తస్మాత్ జాగ్రత్త.. యాసిడ్ పరీక్షలోనూ దొరకని కొత్త కల్తీ!



న్యూఢిల్లీ: బంగారం కొనుగోలుదారులు, నగల వ్యాపారులను ఆందోళనకు గురిచేస్తున్న కొత్త తరహా కల్తీ దందా వెలుగులోకి వచ్చింది. బంగారంలో రుథేనియం, ఇరిడియం, ఓస్మియం వంటి భార లోహాల సన్నని పొడిని కలిపి దాని బరువును కృత్రిమంగా పెంచుతున్నారు. ఈ కల్తీ బంగారం అసలైన బంగారంలా ఉండటమే కాకుండా సాధారణంగా చేసే యాసిడ్ పరీక్ష, టచ్‌స్టోన్(గీటురాయి) పరీక్షల్లోనూ దొరుకడం లేదు. నగలను తయారు చేసేందుకు బంగారాన్ని కరిగించినప్పుడు మాత్రమే అసలు మోసం బయటపడుతున్నది. ఈ కొత్త తరహా కల్తీని మార్కెట్లో 'గోల్డ్ పౌడర్'గా పిలుస్తున్నట్టు వ్యాపార వర్గాలు చెప్తున్నాయి. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సరాఫా మార్కెట్లో పనిచేస్తున్న పలువురు నగల తయారీ కళాకారులు బంగారం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఇండోర్ సిల్వర్, గోల్డ్ అండ్ జ్యువెలరీ ట్రేడర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించింది. బులియన్ వ్యాపారులు, మధ్యవర్తులు బంగారం కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. 99.50 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం వ్యాపారానికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్టు స్థానిక వ్యాపారవర్గాలు తెలిపాయి.

మూడేండ్లుగా భారీ లోహాల కల్తీ ఫిర్యాదులు

రుథేనియం, ఇరిడియం, ఓస్మియం వంటి లోహాలను బంగారంలో కలుపుతున్నారన్న ఫిర్యాదులు గత రెండు మూడేండ్లుగా వస్తున్నాయని వ్యాపారులు చెప్తున్నారు. వీటి సాంద్రత ఎక్కువగా ఉండటంతో తక్కువ పరిమాణంలో కలిపినా బంగారం మొత్తం బరువు పెరుగుతుంది. మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ మార్గాల ద్వారా ఈ కల్తీ పదార్థాలు భారత మార్కెట్లకు చేరుతున్నట్టు అనుమానిస్తున్నారు. వీటిని చైనాలో తయారు చేస్తున్నారన్న సందేహాలు కూడా ఉన్నప్పటికీ, వాటి మూలాలపై స్వతంత్రంగా నిర్ధారణ కాలేదు. సాధారణ యాసిడ్, గీటురాయి పరీక్షలతో పాటు పాతతరహా క్యారెట్ పరీక్షా యంత్రాలు కూడా ఈ కల్తీని గుర్తించడంలో విఫలమవుతున్నట్టు వ్యాపారులు చెప్తున్నారు. ఎక్స్‌రే ఫ్లోరోసెన్స్ (ఎక్స్ఆర్ఎఫ్) పరీక్షలు, ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులతో బంగారంలోని ఇతర లోహాల ఉనికిని గుర్తించే అవకాశం ఉన్నది. అందువల్ల బంగారం కొనుగోలు, విక్రయాల్లో నాణ్యతా పరీక్షలను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఏర్పడింది.

ఎల్ఐసీ లాభం 12,076 కోట్లు



న్యూఢిల్లీ, దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.12,076 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.10,053 కోట్ల లాభంతో పోలిస్తే 20 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షాకాలంలో సంస్థ ఆదాయం రూ.2,39,614 కోట్ల నుంచి రూ.2,62,739 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లో నూతన ప్రీమియం వసూళ్లతో రూ.1,47,018 కోట్ల ఆదాయం సమకూరగా, రెన్యువల్ ప్రీమియం వసూళ్లు రూ.68,375 కోట్లుగా ఉన్నాయి. కానీ, తొలి ఏడాది ప్రీమియం వసూళ్లు మాత్రం రూ.10,836 కోట్ల నుంచి రూ.10,432 కోట్లకు తగ్గినట్టు పేర్కొంది.

నెల్లూరును అతలాకుతలం చేసిన పెద గాలివాన



గాలివాన ఒక ప్రకృతి వైపరీత్యం. ఒక భయంకరమైన అనుభవం. వందేళ్ల క్రితం సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేని రోజుల్లో రేడియో వార్తలే ఆధారం. వార్తల్లో తుఫాను అని చెపితే గుండెల్లో గుబులు. సరిగ్గా వందేళ్ల నాటి నెల్లూరు పెద గాలివాన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ కథలు కథలుగా చెబుతూనే ఉంటారు. నవంబరు ఒకటి, 1927న నెల్లూరును తుఫాను కాటేసింది.

అక్టోబరు 30వ తేదీ బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. ఇది తుఫానుగా మారి నవంబరు 1, 2 తేదీల్లో నెల్లూరు వద్ద తీరం దాటింది. 12గంటల పాటు నెల్లూరును వణికించింది. ఒకటో తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు మొదలైన తుఫాను రెండో తేదీ అర్ధరాత్రి ఒంటిగంట వరకు బలమైన ప్రభావం చూపింది. 25 మైళ్ల రేడియస్‌తో కోవూరు నుంచి గూడూరు డివిజన్ వరకు ప్రతాపాన్ని చూపింది. కడప జిల్లా వరకు ఈ ప్రభావం ఉన్నప్పటికీ నెల్లూరు జిల్లా మాత్రం పూర్తిగా అతలాకుతలమైంది. ఒకటో తేదీన జిల్లా యంత్రాంగం సైతం నిర్వేదంలో ఉండిపోయింది. ఏమి జరుగుతుందో కూడా చూడలేని భయానక స్థితి. అధికారులు సైతం బయటకు రాలేని ప్రచండ తుఫాను అది. ఆ విధ్వంసం రోజున నెల్లూరు పట్టణంలో వేల ఇళ్ల కిటికీలు, ద్వారబంధాలు గాలికి ఊడి పడిపోయాయి. రెండో తేదీన అధికారులు బయటకు వచ్చి చూసేటప్పటికి నెల్లూరు స్వరూపమే మారిపోయింది. వందలాది చెట్లు పడిపోయాయి. రోడ్లు, వీధులు కూలిన చెట్లతో నిండి ఉన్నాయి. పెంకుటిళ్లు పడిపోయాయి. ముత్తుకూరు, కోవూరు, గూడూరు తాలూకా ఆఫీసు, పబ్లిక్ భవనాలు నిట్టనిలువుగా కూలిపోయాయి. కలెక్టర్ ఇంటి భవనం, ప్రభుత్వ ఆస్పత్రి భవనాలు కూలిపోయాయి. కలెక్టర్ కార్యాలయ కాంపౌండులో మర్రిచెట్లు వేళ్లతో సహా నేలకూలింది. టౌను హాలు, జూబ్లీ హాస్పిటల్ బాగా దెబ్బతిన్నాయి. అప్పటికే పక్కాభవనాలు నిర్మించుకున్న చర్చిలు, ప్రైవేటు ఆస్పత్రులు, మిషన్ స్కూలు భవనాలు కూలిపోయాయి. మునిసిపాలిటీ వాటర్ వర్క్స్, ఆయిలుతో ఏర్పాటుచేసిన పట్టణంలోని వీధి దీపస్తంభాలు, వాషింగ్టన్ లైట్స్ కూడా దెబ్బతిని చాలాకాలం నెల్లూరును అంధకారంలో ఉంచాయి. పెద్ద పడుగుపాడు వద్ద గూడ్సురైలు పడిపోయింది.

ఒప్పందాలు సరే.. పెట్టుబడులేవి?

ప్రకటనలకే పరిమితమైన పరిశ్రమల స్థాపన

రేవంత్ సరార్ గత ఎంవోయూలపై సందేహాలు

మరోసారి హైదరాబాద్‌లో 'గ్లోబల్ సమ్మిట్' ఆర్భాటం

'ఇన్వెస్ట్ తెలంగాణ'పై వెల్లువెత్తుతున్న విమర్శలు



హైదరాబాద్:

హైదరాబాద్ శివారులో ప్రతిపాదిత 'ఫ్యూచర్ సిటీ' వేదికగా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'.. ప్రచార ఆర్భాటాలకే పరిమితమని, రేవంత్‌రెడ్డి సరార్ చేస్తున్న పెట్టుబడుల ప్రచారం అంతా పచ్చి డొల్ల అని ప్రతిపక్షాలు, ఆర్థిక విశ్లేషకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ఈ సదస్సుకు హాజరు కావాలంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను రేవంత్‌రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించడం, దానికి ఆయన సానుకూలంగా స్పందించడం కేవలం రాజకీయ సంబంధాల కోసమే తప్ప.. గ్రౌండ్‌లో వాస్తవ రూపం దాల్చే పరిస్థితులేవీ లేవనే విమర్శలున్నాయి. దావోస్ వేదికగా రూ.1.79 లక్షల కోట్లు, అమెరికా-కొరియా పర్యటనల ద్వారా మరో రూ.31,500 కోట్లు అంటూ కాగితాలపై చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వాటిలో కనీసం 5 శాతం పెట్టుబడులు కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి తీసుకురాలేదని నిపుణులు నిలదీస్తున్నారు. కేవలం లక్ష రూపాయల పెయిడ్-అప్ క్యాపిటల్ ఉన్న షెల్ కంపెనీలతో రూ.345 కోట్ల ఒప్పందాలు కుదుర్చుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తినప్పుడు ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వలేకపోయిందని బీఆర్ఎస్ నేతలు ఆధారాలతో ఎత్తిచూపుతున్నారు. అంతర్జాతీయ బ్రాండ్ల ను రాష్ట్రానికి తెచ్చామంటూ ఫొటోషూట్లతో సరిపెడుతున్నారే తప్ప.. వాటితో రాష్ట్ర యువతకు ఎన్ని ఉద్యోగాలు లభించాయో ప్రభుత్వం ఇప్పటివరకు శ్వేతపత్రం విడుదల చేయకపోవడం వారి వాదనలకు బలం చేకూరుస్తున్నది.

పైసలు వృథా-ప్రయోజనం శూన్యం

ప్రజాధనాన్ని కోట్ల రూపాయల్లో వెచ్చించి సీఎం, మంత్రులు, అధికారుల బృందాలు విదేశాలకు చకర్లు కొట్టడం రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదని, కేవలం అదో లగ్జరీ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌గా మారిపోయిందని విమర్శకులు దుయ్యబడుతున్నారు. ఈ క్రమంలోనే ఫ్యూచర్ సిటీ పేరిట వచ్చే నెలలో నిర్వహించే సమ్మిట్‌ను సైతం మరో భారీ ప్రజాధన వృథా కార్యక్రమంగానే అభివర్ణిస్తున్నారు. అసలు మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు లేనిచోట 'ఫ్యూచర్ సిటీ' పేరిట గ్రాఫిక్స్ ప్రజెంటేషన్లు చూపిస్తూ జాతీయస్థాయి నాయకులను పిలువడం.. ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడేనని మండిపడుతున్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధి, రైతు భరోసా, రుణమాఫీ వంటి ప్రాథమిక హామీల అమల్లో ప్రభుత్వం చేతులెత్తేసిందని.. ప్రజల్లో వ్యక్తమవుతున్న తీవ్ర అసంతృప్తిని కప్పిపుచ్చుకోవడానికే ఈ 'ఇన్వెస్ట్ తెలంగాణ' ప్రహసనాన్ని తెరపైకి తెచ్చారని విపక్షాలు మండిపడుతున్నాయి. ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులకే అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొన్న వేళ.. ఇలాంటి సదస్సుల పేరిట కోట్ల రూపాయల ప్రచార ఖర్చులు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శిస్తున్నారు.

మూడేండ్లుగా ఒక్క ప్రాజెక్టూ మొదలు కాలేదు

అసెంబ్లీ ఎన్నికల ముందు లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కొలువులిస్తామని ఊదరగొట్టిన రేవంత్‌రెడ్డి.. అధికారం చేపట్టి మూడేండ్లు కావస్తున్నా ఆ దిశగా ఒక్క అడుగూ వేయలేకపోయారని విద్యార్థి, నిరుద్యోగ సంఘాలు నిప్పులు చెరుగుతున్నాయిప్పుడు. ఐటీ కారిడార్లలో నియామకాలు మందగించడం, పారిశ్రామిక వాడల్లో కొత్త యూనిట్లు రాకపోవడం సరార్ వైఫల్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించడంలో చిత్తశుద్ధి చూపకపోతే ప్రజలు ఈ అంకెల గారడీని ఎంతమాత్రం నమ్మే పరిస్థితి లేదని ప్రతిపక్షాలు హెచ్చరిస్తున్నాయి.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు గండి

కొత్త పరిశ్రమలను ఆహ్వానించాల్సింది పోయి, రేవంత్ సరార్ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఘోరంగా దెబ్బతిన్నదని రియల్ ఎస్టేట్, వాణిజ్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హైడ్రా చేపట్టిన విచక్షణారహిత కూల్చివేతల వల్ల నిర్మాణ రంగంలో లావాదేవీలు 40 శాతానికి పైగా పడిపోయాయని, ఇది నగరంలో పెట్టుబడుల వాతావరణాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన వేల కోట్ల రూపాయల సబ్సిడీలు, ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉండటంతో వారు తమ విస్తరణ ప్రణాళికలను పకనపెట్టి ఇతర రాష్ట్రాల వైపు చూస్తున్నారు.

రాజకీయం కాదు, అంకెలతో మాట్లాడండి



తెలంగాణ ప్రజలకు ఒక సంతోషకరమైన వార్త. యాదాద్రి ప్రాజెక్టులో 800 మెగావాట్ల ఐదో యూనిట్ పూర్తయి గ్రిడ్‌కు సింక్రనైజ్ అయింది. దీంతో మొత్తం 4,000 మెగావాట్ల ప్రాజెక్టు మరో కీలక మైలురాయిని చేరుకుంది. అలాగే, యాదాద్రికి కోల్ ఇండియా నుంచి సంవత్సరానికి సుమారు 50 లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం లభించడం కూడా మంచి పరిణామం. నల్లగొండ జిల్లా దామరచర్లలోని ఈ యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు బొగ్గు గనులకు దూరంగా ఉండటంతో అవసరమైన బొగ్గును తరలించడానికి భారీ వ్యయం అవుతుందని, దీనివల్ల రాష్ట్రంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ప్రస్తుత ప్రభుత్వం వాదిస్తోంది. 4,000 మెగావాట్ల భారీ విద్యుత్ ప్రాజెక్టును కేవలం బొగ్గు రవాణా ఖర్చు ఆధారంగా అంచనా వేయడం సమగ్ర విధానం కాదు. భూమి, నీరు, రైల్వే కనెక్టివిటీ, బొగ్గు రవాణా, విద్యుత్ ఇవాక్యుయేషన్, ప్రసార అవసరాలు, ప్రధాన విద్యుత్ వినియోగ కేంద్రాలకు సమీపం, పర్యావరణ అంశాలు, మొత్తం జీవితకాల విద్యుత్ ఉత్పత్తి వ్యయం- అన్నింటినీ కలిపి చూడాలి.ఐదు 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్లతో మొత్తం 4,000 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును రూపొందించారు. దామరచర్లలో ప్రాజెక్టును ఏర్పాటు చేయాలన్న నిర్ణయం గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకున్నారు. ఆ నిర్ణయంపై రాజకీయ భేదాభిప్రాయాలు ఉండవచ్చు. కానీ దాని సమర్థతను వాస్తవాల ఆధారంగా సమీక్షించాలి. దామరచర్లకు కీలకమైన మౌలిక వసతుల అనుకూలతలు ఉన్నాయి. కృష్ణా నది నుంచి సుమారు 208 క్యూసెక్కుల నీరు, అంటే సంవత్సరానికి దాదాపు 6.6 టీఎంసీల కేటాయింపు ఉంది. అవసరమైన భూమి అందుబాటులో ఉంది. సమీపంలోని విష్ణుపురం రైల్వే స్టేషన్ ద్వారా బొగ్గును రైలుమార్గంలో తరలించే అవకాశం ఉంది. విద్యుత్‌ను తరలించేందుకు అవసరమైన ఇవాక్యుయేషన్ వ్యవస్థను కూడా ప్రణాళిక చేశారు. యాదాద్రి ప్రారంభ ప్రణాళికల్లోనే వివిధ బొగ్గు సరఫరా మార్గాలను పరిగణించారు. సంబంధిత ప్రాజెక్టు, పర్యావరణ పత్రాల్లో సింగరేణి సహా దేశీయ బొగ్గుతో పాటు కాకినాడ, కృష్ణపట్నం వంటి రేవుల ద్వారా దిగుమతి చేసుకునే బొగ్గును కూడా పరిగణించారు. రైల్వే రవాణా కూడా సరఫరా వ్యవస్థలో భాగమే. జి-9 గ్రేడ్ బొగ్గును సింగరేణి నిరంతరం, అవసరమైన పరిమాణంలో సరఫరా చేయగలదా అన్నదే అసలు ప్రశ్న. సింగరేణిలో తగినంత జి-9 బొగ్గు లభించకపోతే మహానది కోల్‌ఫీల్డ్స్, కోల్ ఇండియా వంటి సంస్థల నుంచి బొగ్గును సమీకరించాల్సి రావచ్చని ప్రభుత్వం చెబుతోంది. దీనివల్ల దాదాపు రూ.40వేల కోట్ల వరకు అదనపు భారం పడవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇది పెద్ద విషయమే.

అయితే, ఈ ఒక్క కారణంతో దామరచర్ల ఎంపిక తప్పు అని నిర్ధారించడం సరికాదు. దేశంలోని థర్మల్ విద్యుత్ రంగాన్ని పరిశీలిస్తే బొగ్గు గనుల పక్కనే అన్ని విద్యుత్ కేంద్రాలు ఉండవని అర్థమవుతుంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి లెక్కల ప్రకారం- దేశంలో నమోదైన 188 బొగ్గు/లిగ్నైట్ ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో కేవలం 22 మాత్రమే పిట్‌హెడ్ ప్లాంట్లుగా (బొగ్గు గనికి దగ్గరలో నిర్మితమైన విగా) ఉన్నాయి. వాటి స్థాపిత సామర్థ్యం సుమారు 41,620 మెగావాట్లు. మిగిలిన 166 ప్లాంట్లు, అంటే దాదాపు 88 శాతం, పిట్‌హెడ్ కానివే. వాటి మొత్తం సామర్థ్యం సుమారు 1,71,055 మెగావాట్లు. అందువల్ల బొగ్గు గనులకు దూరంగా థర్మల్ విద్యుత్ కేంద్రం ఉండటం అసాధారణం కాదు. బొగ్గు రవాణా వ్యయం ముఖ్యమే కానీ అది ఒక్కటే నిర్ణయాత్మక అంశం కాదు.

రైస్ మిల్లింగ్ వ్యవస్థను గాడిలో పెట్టాలి



తెలంగాణలో దశాబ్ద కాలంగా రైస్ మిల్లింగ్ వ్యవస్థ అనేక సమస్యలతో సతమతమవుతున్నది. ప్రభుత్వ విధానాల్లోని లోపాలు, ఏకపక్ష కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఒప్పందాలు, అధికారుల నిర్లక్ష్యం, కొంతమంది మిల్లర్ల అక్రమాలు ఈ పరిస్థితికి కారణం. ఈ వ్యవస్థను గాడిలో పెట్టి, రైతులు, మిల్లర్లు, కార్మికుల ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం 100 కిలోల ధాన్యానికి 67 కిలోల బియ్యం ఇవ్వాలి. అయితే ధాన్యం నాణ్యత, తేమ శాతం, నిల్వ పరిస్థితులు తదితర అంశాలు బియ్యం దిగుబడిపై ప్రభావం చూపుతాయి. వాస్తవ దిగుబడిని శాస్త్రీయంగా నిర్ధారించకుండా, నిర్దేశిత పరిమాణంలో బియ్యం ఇవ్వలేకపోయిన ప్రతి మిల్లర్‌ను ఒకే విధంగా ఎగవేతదారుగా పరిగణించడం సమంజసం కాదు. అందువల్ల ఖరీఫ్, రబీ సీజన్లకు విడివిడిగా టెస్ట్ మిల్లింగ్ నిర్వహించి, వాస్తవ అవుట్‌టర్న్ రేషియోను నిర్ధారించాలి. ఉద్దేశపూర్వకంగా అక్రమాలకు పాల్పడిన వారిని, పరిస్థితులు లేదా విధానపరమైన లోపాల వల్ల బకాయిపడిన వారిని వేరు చేయాలి. ప్రతి పంట సీజన్ తర్వాత నిల్వలను తనిఖీ చేసి, ధాన్యం, బియ్యం సరఫరా, బకాయిలపై అధికారులు లెక్కలు తేల్చాలి. గతంలో ఈ ప్రక్రియ సక్రమంగా జరిగిందా? పాత బకాయిలను పరిష్కరించకుండానే, నిల్వలను సమగ్రంగా తనిఖీ చేయకుండానే తదుపరి సీజన్లలో ధాన్యం కేటాయింపులు కొనసాగించారా? అనే అంశాలను సమీక్షించాలి. నాణ్యత లేని ధాన్యం, గన్నీ సంచుల వల్ల మిల్లర్లు ఎదుర్కొన్న నష్టాలు, పెరిగిన హమాలీ ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. అలాగే అధికారులు నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా వారిపైనా నిష్పక్షపాత దర్యాప్తు జరగాలి. ధాన్యం సకాలంలో తిరిగి తీసుకోకపోవడం వల్ల తరుగు, నాణ్యత నష్టాలు ఏర్పడుతున్నాయని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత లోపించిన ధాన్యం వల్ల బియ్యం రంగు మారి, ఎఫ్‌సీఐ వద్ద తిరస్కరణకు గురైనప్పుడు నష్టానికి అసలు కారణాలను పరిశీలించాలి. ధాన్యం నాణ్యత, నిల్వ, తరలింపులోని లోపాలకు మిల్లర్లనే పూర్తి బాధ్యులుగా చేయడం న్యాయం కాదు. మరోవైపు, మిల్లర్లకు చెల్లించాల్సిన మిల్లింగ్, రవాణా చార్జీలు, ఇతర అర్హమైన బకాయిలపై ప్రభుత్వం సమగ్ర లెక్కలు ప్రకటించి, చెల్లింపులు జరపాలి. ధాన్యం తరలింపులో జాప్యం వల్ల ఏర్పడే నష్టాలకు పరిహారం లేదా డెమరేజ్ చెల్లింపులపై స్పష్టమైన విధానం రూపొందించాలి. ముఖ్యమంత్రి- అధికారులతో, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలను వినాలి. వాస్తవాలను సమీక్షించి, విల్‌ఫుల్ డిఫాల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. నాన్-విల్‌ఫుల్ డిఫాల్టర్ల విషయంలో ఉపశమనం కల్పించాలి. అర్హమైన ప్రభుత్వ బకాయిలను చెల్లించి, వివాదాస్పద బకాయిలను సమీక్షించాలి. నిబంధనల ప్రకారం వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు అవకాశం కల్పించాలి. భవిష్యత్తులో పారదర్శకమైన సీఎంఆర్ ఒప్పందాలు, సీజన్ వారీ టెస్ట్ మిల్లింగ్, క్రమబద్ధమైన నిల్వల తనిఖీలు, సమయానుకూల ధాన్యం తరలింపు, స్పష్టమైన బాధ్యతలతో కూడిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ఇప్పటికే ఉన్న పరిశ్రమలను కాపాడుతూ, తప్పు చేసినవారిని శిక్షించే సమతుల్య విధానం అవసరం.

కేంద్రం కలిసొస్తేనే తుఫాన్లకు ఎదురీదేది!

వచ్చేది ఎంత పెద్ద తుఫానైనా పర్యవేక్షించేది చంద్రబాబు నాయుడైతే దాన్ని అదుపు చేయటం సాధ్యమే అనిపిస్తుంది! నష్టాన్ని హద్దుమీరనివ్వని ముఖ్యమంత్రి కాబట్టి తుఫాన్లు తోక ముడిచి తీరం దాటుతాయి! ఒకదానివెనుక ఒకటిగా 'అర్నబ్', 'మురసు' సైక్లోన్లు వచ్చినప్పటికీ, అవి దూరాన పొడ చూపినప్పుడే సంసిద్ధంగా ఉండటం వల్ల, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవటం వల్ల- ఆ రెండు తుఫాన్ల వల్ల ప్రాణనష్టం తక్కువే జరిగింది. మొదట అక్టోబర్ 28న వచ్చిన 'అర్నబ్' రూ.4,526 కోట్ల నష్టం చేసిందని అంచనా. ఈ తుఫాను వల్ల ఒరిస్సా దక్షిణ ప్రాంతాల్లో 90,000 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని లెక్కలు చెప్తున్నాయి. తర్వాత నవంబర్ 3న వచ్చిన 'మురసు' తుఫాను వల్ల 52,500 హెక్టార్లలో కాపుకొచ్చిన పంట నష్టమైంది.

ఈ రెండు తుఫాన్ల వల్ల పోయిన ప్రాణాలు ఏడు మాత్రమేనని ప్రాథమిక అంచనాలో తేలింది. రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్.టి.జి.యస్)తో పాటు సాంకేతిక నిపుణుల సహాయం వల్ల ప్రాణనష్టం, సంపద నష్టం తక్కువయ్యాయి. ఎప్పటి మాదిరే కేంద్ర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపిన తర్వాత, నష్టం ప్రాథమిక అంచనాలను లెక్కలోకి తీసుకొని, ధన సాయం, ఇతర సహకారాలు వస్తు రూపేణా అందజేసే అవకాశం ఉంది. అక్టోబర్ 2014లో 'హుద్ హుద్' తుఫాను సంభవించినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత చొరవతో అధికారుల కంటే ముందుండి మార్గదర్శకత్వం వహించి తుఫానుతో పోరాడారు. నాయకుడిగా ధన, మాన, ప్రాణాల రక్షణకు బలమైన కారణమయ్యారు. ప్రభుత్వాలన్నీ ఆపద సమయాల్లో ఎంతోకొంత ఆదుకొనే ప్రయత్నం చేస్తాయి. కానీ ప్రభుత్వాన్ని మొత్తం క్షేత్రస్థాయికి హుటాహుటిన తరలించి ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తే ముందుండి సహాయక చర్యలు చేపట్టడం చాలా అరుదు. అధికారం ఉన్నది అనుభవించటానికే అనుకొనే రాజకీయ నాయకుల మధ్య, ఆపదల్లో ప్రజలను ఆదుకోవటమే తన బాధ్యతగా, లక్ష్యంగా భావించే చంద్రబాబు వ్యవహార శైలి కారణంగానే సామాన్యుడి నుంచి అమిత ఆదరణ, మెప్పు లభిస్తాయి.

రాత్రి ఈ 6 పనులు చేస్తున్నారా?

మీ జీవితంలో అద్భుతమైన మార్పు ఖాయం!



ఉదయంతో మొదలయ్యే రోజు రాత్రికి పూర్తవుతుంది. కొన్ని మనం అనుకున్న విషయాలు, కొన్ని అనుకోని సందర్భాలతో ముగుస్తుంది. చాలాసార్లు అంతా రొటీన్ అనీ అనిపిస్తుంది. అలా కాకుండా మలిసంధ్యను... మరునాటికి ఉత్సాహాన్నిచ్చేదిగా, మంచి విజయానికి మెట్టుగా మార్చుకొనేందుకు విజేతలు పాటించే కొన్ని చిట్కాలున్నాయి. పనులన్నీ పూర్తయ్యాక సాయంసంధ్య వేళ ఓ పది నిమిషాలు ఆ రోజు ఎదురైన సవాళ్లను ఓసారి అవలోకించాలి. అందులో మనం ఎంత వరకూ కృతకృత్యులం అయ్యామో, ఎక్కడ అంచనా తప్పామో అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. కాస్త అవలోకిస్తే మరునాటికి కొన్ని మంచి ఆలోచనలు జమ చేసుకోవచ్చు.ప్రతి రోజూ కొంచెమైనా మనకు మంచి జరుగుతుంది. ఆరోజు మీరు అనుకున్నవి అనుకున్నట్టు పూర్తి చేసిన పనులు, వాటికి సహకరించిన వ్యక్తులు, మీ శరీరం, ఈ భూమి... ఇలా అన్నింటి పట్ల కృతజ్ఞత తెలిపేలా గ్రాటిట్యూడ్ జర్నల్ రాయడం అన్నది మరో రోజుకి పాజిటివ్ దృక్పథాన్ని పోగేసుకోవడమే. మంచినిద్ర కూడా మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తుంది. తద్వారా చక్కటి నిర్ణయాలు తీసుకుంటాం. కాబట్టి నిద్రకు ఒక టైమ్‌ను నిర్ణయించుకోండి. చక్కగా పక్కను సర్దుకుని రోజూ ఆ సమయానికి వాలిపోండి. సాయంత్రం వేళల్లో ఇంట్లో నలుగురినీ ఒక దగ్గర చేర్చి వాళ్లతో పాటు కబుర్లు చెప్పడానికి ప్రాధాన్యమివ్వండి. బంధాలు బలోపేతం అవ్వడమే కాదు, మీరూ ఉత్సాహంగా ఉంటారు.తెల్లవారాక ఏం పనులు చేయాలి అనుకుంటున్నారో ముందురోజే రాసుకోవడం వల్ల కన్ఫ్యూజన్ లేకుండా పూర్తి చేసుకోవచ్చు. దానివల్ల ప్రొడక్టివిటీ పెరుగుతుంది.ఇక రోజును ఎలా ముగించామన్నదీ ముఖ్యమే. తేలికపాటి ఆహారం తీసుకోవడం, నిద్రకు చాలా ముందే గ్యాడ్జెట్లను పక్కన పెట్టేయడం, కెఫీన్‌కు దూరంగా ఉండటం లాంటివి నైట్ రొటీన్‌గా మార్చుకుంటే అనుకున్న లక్ష్యాలను సాధించడం ఎంతో సులువు.

మహిళలు ఆరోగ్యం కోసం..
పైలేట్స్, శక్తి వ్యాయామం.. రెండింటిలో ఏది చేస్తే మేలు..?



పైలేట్స్, శక్తి వ్యాయామం.. మహిళల ఆరోగ్యానికి ఏది మేలు? ఎముకలు, కండరాలు, కీళ్లను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచడంలో ఈ రెండింటి పాత్ర ఏమిటన్నది చాలామందికి ఉన్న సందేహం. పైలేట్స్ శరీర భంగిమ, శ్వాస, కదలికల సమన్వయం, శరీర మధ్యభాగపు కండరాల నియంత్రణపై దృష్టి పెడుతుంది. శరీర బరువు లేదా ప్రత్యేక పరికరాల సాయంతో ఈ వ్యాయామం చేస్తారు. శక్తి వ్యాయామంలో డంబెల్స్, బరువులు, యంత్రాలు లేదా వ్యాయామ పట్టీలతో కండరాలపై క్రమంగా భారాన్ని పెంచుతారు. ఇలా చేయడం వల్ల కండరాలు, ఎముకలు బలపడతాయి.

భారీగా తగ్గే ఎముకల సాంద్రత..

మహిళల్లో రుతుక్రమం ఆగే దశలో ఈస్ట్రోజెన్ హార్మోన్ తగ్గడం వల్ల ఎముకల సాంద్రత వేగంగా పడిపోతుంది. 50 ఏళ్లు దాటినవారిలో కండరాలు, ఎముకల బలం కూడా తగ్గుతుంది. ఎక్కువసేపు కూర్చుని పనిచేసేవారిలో కండరాలు బలహీనపడడం, తుంటి బిగుసుకుపోవడం, శరీర భంగిమ దెబ్బతినడం కనిపిస్తాయి. సాధారణంగా 20 ఏళ్ల చివరి నుంచి 30 ఏళ్ల ప్రారంభం వరకు ఎముకల గరిష్ఠ సాంద్రత ఏర్పడుతుంది. ఆ తర్వాత వాటిని కాపాడుకోవడం ముఖ్యం. కండరాల బలం కూడా 30 ఏళ్ల నుంచే తగ్గడం ప్రారంభమై, 60 ఏళ్ల తర్వాత వేగవంతమవుతుంది. బోలు ఎముకల వ్యాధి ప్రారంభంలో లక్షణాలు చూపదు. చిన్నగా పడిపోయినా మణికట్టు, వెన్నెముక లేదా తుంటి ఎముక విరిగినప్పుడు సమస్య బయటపడుతుంది. పురుషుల్లోనూ వయసు పెరిగేకొద్దీ ఎముకల బలం తగ్గుతుంది. ఎముకల సాంద్రత తగ్గినవారు, కుటుంబంలో ఎముకలు విరిగిన చరిత్ర ఉన్నవారు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి.

పైలేట్స్ వల్ల ఏం జరుగుతుంది..?

పైలేట్స్ శరీర సమతుల్యత, కదలికల సమన్వయాన్ని మెరుగుపరచి పడిపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీర మధ్యభాగం, తుంటి కండరాలను బలోపేతం చేసి వెన్నెముకకు మద్దతునిస్తుంది. శరీర భంగిమ, కదలికల సామర్థ్యం మెరుగుపడడంతోపాటు గాయాల నుంచి కోలుకుంటున్నవారికి, కొత్తగా వ్యాయామం ప్రారంభించేవారికి ఉపయోగపడుతుంది. అయితే ఎముకలపై పడే భారం పరిమితంగా ఉంటుంది. రుతుక్రమం ఆగిన మహిళలపై జరిగిన అధ్యయనంలో అధిక తీవ్రతతో కూడిన శక్తి వ్యాయామం ఎముకల సాంద్రతను పెంచగా, పైలేట్స్ వల్ల గణనీయమైన మార్పు కనిపించలేదు. ఎముకల సాంద్రత తక్కువగా ఉన్నవారు ముందుకు ఎక్కువగా వంగడం, శరీరాన్ని అతిగా మెలితిప్పడం వంటి కదలికలు జాగ్రత్తగా చేయాలి.

ఎముకల బలానికి శక్తి వ్యాయామం ముఖ్యం..

ఎముకల బలానికి శక్తి వ్యాయామం మెరుగైనది. ముఖ్యంగా తుంటి, వెన్నెముకపై తగిన భారం పడే వ్యాయామాలు ఉపయోగపడతాయి. కండరాలు బలపడితే కీళ్లకు రక్షణ లభించి, సమతుల్యత మెరుగవుతుంది. అయితే బరువులను ఒక్కసారిగా పెంచితే నడుము, మోకాళ్లు, భుజాలకు గాయాలయ్యే ప్రమాదం ఉంటుంది. బోలు ఎముకల వ్యాధి ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవాలి. వారానికి రెండు లేదా మూడు రోజులు శక్తి వ్యాయామం, ఒకటి లేదా రెండు రోజులు పైలేట్స్ చేయవచ్చు. వీటితో పాటు నడక, సమతుల్యత వ్యాయామాలు చేయాలి. ప్రొటీన్ ఉన్న ఆహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన మేరకు కాల్షియం, విటమిన్ డి పొందాలి. భారత్‌లో విటమిన్ డి లోపం సాధారణంగా కనిపిస్తుంది కాబట్టి అవసరమైతే రక్తపరీక్ష చేయించుకోవడం మంచిది. ఎముకలు విరిగిన చరిత్ర, దీర్ఘకాలిక స్టెరాయిడ్ వాడకం ఉన్నవారు వ్యాయామానికి ముందు వైద్యులను సంప్రదించాలి. నిరంతర వెన్నునొప్పి, ఎత్తు తగ్గడం, వీపు వంగడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. వ్యాయామం మానేయడం సరైన పరిష్కారం కాదు. శరీర సామర్థ్యానికి తగినట్లు వ్యాయామం చేయాలి. ఎముకలు, కండరాలను బలోపేతం చేయడానికి శక్తి వ్యాయామం పునాది కాగా, శరీరాన్ని సమతుల్యంగా కదిలించడానికి పైలేట్స్ తోడ్పడుతుంది. రెండింటినీ కలిపి క్రమం తప్పకుండా చేయడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సలో కీలక ముందడుగు..

మూలకణాలతో మెరుగైన ఫలితాలు..



పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సలో జపాన్ వైద్యరంగం మరో కీలక ముందడుగు వేసింది. మూలకణ చికిత్స ద్వారా ఈ వ్యాధికి చికిత్స అందించే ప్రక్రియలో భాగంగా తొలిసారిగా ఒక రోగికి మెదడులో కణాలను మార్పిడి చేసినట్లు ఈ చికిత్సను అభివృద్ధి చేసిన జపాన్ ఔషధ సంస్థ వెల్లడించింది. దేశంలో ఈ చికిత్సకు షరతులతో కూడిన అనుమతి లభించిన నేపథ్యంలో ప్రపంచంలోనే తొలిసారిగా ఈ ప్రక్రియ చేపట్టడం విశేషం. సుమిటోమో ఫార్మా సంస్థ అభివృద్ధి చేసిన ఈ చికిత్సలో ప్రేరేపిత బహుశక్తి మూలకణాలను ఉపయోగిస్తారు. ఇవి శరీరంలోని వివిధ రకాల కణాలుగా అభివృద్ధి చెందగలిగే సామర్థ్యం కలిగిన కణాలు. ఇప్పటికే ప్రత్యేక విధులు నిర్వహించే పరిపక్వ కణాలను తిరిగి ప్రారంభ దశకు తీసుకురావడం ద్వారా వీటిని తయారు చేస్తారు. ఆరోగ్యవంతమైన దాతల నుంచి సేకరించిన ఈ మూలకణాలను మెదడులో డోపమైన్‌ను ఉత్పత్తి చేసే కణాల పూర్వగాములుగా అభివృద్ధి చేస్తారు. పార్కిన్సన్స్ వ్యాధి ఉన్నవారిలో ఈ కణాలు తగ్గిపోతాయి. అనంతరం లక్షల సంఖ్యలో ఈ కణాలను రోగి మెదడులోకి మార్పిడి చేస్తారు. అక్టోబర్‌లో క్యోటో విశ్వవిద్యాలయ ఆసుపత్రిలో తొలి కణ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించినట్లు సంస్థ ప్రకటించింది. అయితే, రోగికి సంబంధించిన ఇతర వివరాలను వెల్లడించలేదు.

పార్కిన్సన్స్ అంటే..

పార్కిన్సన్స్ అనేది దీర్ఘకాలికంగా నాడీ వ్యవస్థను దెబ్బతీసే వ్యాధి. ముఖ్యంగా శరీర కదలికలపై ప్రభావం చూపుతుంది. చేతులు వణకడం, కదలికల్లో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా కోటి మందికి పైగా ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు అంచనా. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలు లక్షణాలను తగ్గించగలవే తప్ప వ్యాధి పురోగతిని ఆపలేవు లేదా నెమ్మదింపజేయలేవు. ఈ నేపథ్యంలో కొత్త మూలకణ చికిత్సపై ఆశలు పెరుగుతున్నాయి. జపాన్‌లో మార్చిలోనే ఈ చికిత్సకు నియంత్రణ సంస్థలు అనుమతి ఇచ్చాయి. అంతకుముందు నిర్వహించిన వైద్య పరీక్షల్లో 50 నుంచి 69 ఏళ్ల మధ్య వయసున్న ఏడుగురు రోగులకు మెదడుకు ఇరువైపులా ఐదు లక్షలు లేదా పది లక్షల కణాలను అమర్చారు. రెండేళ్ల పాటు వారిని పరిశీలించగా, తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఏవీ కనిపించలేదు. వారిలో నలుగురి వ్యాధి లక్షణాల్లో మెరుగుదల నమోదైంది.

డయాబెటిస్‌తో పళ్లు ఊడిపోతాయా?..

ఈ 6 సమస్యలను అస్సలు నిర్లక్ష్యం చేయకండి!



ముఖ నిర్మాణంలో దంతాలు కీలకం. ఆహారం నమలడానికి మాత్రమే కాకుండా దంతాలు మనిషి ఆరోగ్య నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తాయని చాలామందికి తెలియదు. పంటినొప్పి వస్తే కనీసం మంచినీరు కూడా తాగలేని పరిస్థితి తలెత్తుతుంది. అయితే, దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అవి మన ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఇక కొన్ని రకాలైన వ్యాధులు శరీరంతోపాటు మన దంతాలపైనా దుష్ప్రభావం చూపుతాయి. వాటిలో ముఖ్యమైంది మధుమేహం. మామూలుగా అయితే డయాబెటిస్ కిడ్నీలు, గుండె తదితర అవయవాలపై ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తుంటారు. అలాంటిది డయాబెటిస్ దంతాలపై ఎలా ప్రభావం చూపుతుంది? దానివల్ల తలెత్తే ఇతర అనారోగ్య సమస్యల గురించి తెలుసుకుందాం. మధుమేహం జీవనశైలి వ్యాధి. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోవడమే డయాబెటిస్. అయితే మధుమేహం అదుపులో లేకపోతే అది రోగి శరీరంలోని వివిధ అవయవాలపై ప్రభావం చూపుతుంది. వీటిలో దంతాలు కూడా ఉండటం గమనార్హం. షుగర్ వల్ల దంతాలు ప్రత్యక్షంగా దెబ్బతినవు. చిగుళ్ల వ్యాధులు అధికంగా వస్తాయి. చిగుళ్లలో ఇన్ఫెక్షన్ ఏర్పడి అవి వాపునకు గురవుతాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే చిగుళ్లలో ఇన్ఫెక్షన్ పెరిగిపోయి దంతాల చుట్టూ ఉండే దవడ ఎముక క్రమంగా కోతకు లోనవుతుంది. దవడ ఎముక విరిగిపోవడం వల్ల దంతాలు వదులైపోతాయి. కొన్ని రోజుల తర్వాత ఊడిపోతాయి.

ఏ రకమైనా ముప్పు తప్పదు

సాధారణంగా డయాబెటిస్ టైప్-1, టైప్-2 అని రెండు రకాలు. టైప్-1 డయాబెటిస్ రోగుల్లో జన్యుపరంగానే ఇన్సులిన్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. టైప్-1 జువెనైల్ డయాబెటిస్ (బాల్యంలోనే మధుమేహం) రోగుల్లో 20 ఏళ్ల లోపే మోలార్ (నమిలే) దంతాలు ఊగిపోతాయి. అంటే ఎవరిలోనైనా నాలుగు మోలార్ దంతాలు వదులైతే వారిని టైప్-1 డయాబెటిస్ రోగులుగా పరిగణిస్తారు. ఇక టైప్-2 రోగుల్లో ఇన్సులిన్ ఉత్పత్తి బాగానే ఉన్నప్పటికీ అది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించలేదు. అయితే, టైప్-1, టైప్-2 డయాబెటిస్‌లు రెండూ కూడా దంతాలపై ప్రభావం చూపుతాయి. ఎక్కువమందిలో టైప్-2 డయాబెటిస్ కనిపిస్తుంది.

గర్భిణులకూ ప్రమాదమే

గర్భిణుల్లో హార్మోన్ల మార్పుల వల్ల కొంతమందిలో చక్కెర స్థాయిలు పెరగడానికి ఆస్కారం ఉంది. ఇలా గర్భ ధారణ సమయంలో డయాబెటిస్ రావడాన్ని జెస్టేషనల్ డయాబెటిస్ అంటారు. అయితే, ప్రసవం తర్వాత 90 శాతం మందికి చక్కెర స్థాయిలు సాధారణ స్థితికి చేరుకుంటాయి. కానీ, చక్కెర స్థాయిలు అధికంగా ఉన్న గర్భిణులకు సైతం మధుమేహ రోగుల్లోలానే చిగుళ్లు, దంతాలపై దుష్ప్రభావం ఉంటుందని గుర్తుంచుకోవాలి.

డయాబెటిస్‌తో దంత సమస్యలు

మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో ప్రధానంగా 6 రకాల దంత సమస్యలు కనిపిస్తాయి. అవి..

పిప్పిపళ్లు : తీసుకునే ఆహారంలోని చక్కెరలు, స్టార్చ్‌లు నోటిలో ఉన్న బ్యాక్టీరియాతో చర్య జరుపుతాయి. దీనివల్ల దంతాలపై పల్చటి జిగురుపొర (ప్లాక్) ఏర్పడుతుంది. ఈ పొరలోని యాసిడ్స్ పంటి పైభాగంలోని ఎనామిల్ డెంటిన్‌ను దెబ్బతిస్తాయి. దీంతో పిప్పిపళ్లు ఏర్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిల మోతాదు ఎంత పెరిగితే అంతగా ఈ పొర ఏర్పడుతుంది. యాసిడ్స్ పెరిగి పిప్పిపళ్ల సమస్య తీవ్రమవుతుంది. చిగుళ్ల వ్యాధులు : డయాబెటిస్ వచ్చినప్పుడు నోటిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. ఫలితంగా నోటిలో బ్యాక్టీరియా పెరుగుతుంది. దీనివల్ల ఏర్పడిన ప్లాక్ గట్టిపడుతుంది. దీన్ని 'టార్టార్' (పళ్లపై గార) అంటారు. ఈ గార బ్యాక్టీరియా వృద్ధి చెందడానికి దోహదపడుతుంది. అలా చిగుళ్లకు దురద (ఇరిటేషన్) కలిగిస్తుంది. దీంతో చిగుళ్లు వాచిపోవడం, రక్తం కారడం లాంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యనే జింజివైటిస్ అంటారు. దీన్ని చిగుళ్ల వ్యాధి మొదటి దశగా భావించవచ్చు. పెరియోడాంటైటిస్ : జింజివైటిస్‌కు సకాలంలో చికిత్స తీసుకోకపోతే అది పంటి కింద ఉన్న ఎముకను తినేయడం మొదలుపెడుతుంది. దీంతో పన్ను ఊగడం లేదా ఊడిపోవడం జరుగుతుంది. పెరియోడాంటైటిస్ అంటే ఇదే. ఈ సమస్య సాధారణ రోగుల కంటే మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో మూడు రెట్లు ఎక్కువ. దీని కారణంగా మధుమేహ రోగుల్లో దంతాలు కదిలిపోతాయి. అంతేకాకుండా చిగుళ్లవాపు, చిగుళ్ల నుంచి చీము కారడం సంభవిస్తాయి.

థ్రష్ : నాలుకపై ఫంగల్ ఇన్ఫెక్షన్ రావడాన్ని థ్రష్ అంటారు. దీనివల్ల నాలుకపై తెలుపు లేదా ఎర్ర రంగు ప్యాచ్ ఏర్పడుతుంది. ఇది కొంత నొప్పిగా ఉంటుంది. మధుమేహ రోగుల్లో థ్రష్ సమస్యను అధికంగా చూస్తుంటాం.

డ్రై మౌత్ : నోటిలో లాలాజలం తగ్గినప్పుడు నోరు పొడిబారుతుంది. దీనినే డ్రై మౌత్ అంటారు. లాలాజలం నోటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుంది. యాసిడ్స్‌ను తటస్థపరుస్తుంది. అలా నోటిలో ఆమ్ల గుణాన్ని తగ్గిస్తుంది. లాలాజలం తగ్గడం వల్ల యాసిడ్స్ స్థాయిలు అధికమై, నోరు అపరిశుభ్రంగా మారుతుంది. దీంతో పిప్పిపళ్లు తదితర సమస్యలు ఏర్పడతాయి.

నోటి దుర్వాసన : మధుమేహ రోగుల్లో నోటిలో దుర్వాసన సమస్య ఎక్కువగా ఉంటుంది. దీనికి కారణం డయాబెటిస్ వల్ల నోటిలో బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఏర్పడటమే.

చికిత్స కష్టం


డయాబెటిస్ రోగులకు దంత సమస్యలు వస్తే సాధారణ రోగులకు చేసినంత సులువుగా చికిత్స చేయలేం. ఎందుకంటే డయాబెటిస్ రోగులకు గాయం త్వరగా మానదు. అందువల్ల దంత సమస్యలున్న మధుమేహ రోగులకు దంతాలకు సంబంధించిన శస్త్రచికిత్స వంటివి చేయాలంటే షుగర్ పూర్తిగా అదుపులో ఉండాల్సిందే. లేకపోతే చికిత్స కష్టం.

నోటి సమస్యలూ పెరుగుతాయి

సాధారణంగా డయాబెటిక్ రోగుల్లో రోగ నిరోధక శక్తి ప్రతిస్పందన ఇమ్యూన్ రెస్పాన్స్ తగ్గుతుంది. అంటే బ్యాక్టీరియాతో పోరాడే శక్తి తగ్గిపోతుంది. దీనివల్ల బ్యాక్టీరియా అధికంగా అభివృద్ధి చెంది నోటిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ క్రమంలో గాయం మానే శక్తి కూడా తగ్గిపోతుంది. ఫలితంగా మధుమేహం ఉన్నవాళ్లకు నోటి వ్యాధులు పెరుగుతాయి. అంతేకాకుండా బ్యాక్టీరియా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. కాబట్టి, నోటిలో ఇన్ఫెక్షన్ కూడా ఎక్కువైపోతుంటుంది. అంటే నోటిలో ఇన్ఫెక్షన్ పెరిగితే మధుమేహం పెరుగుతుంది. మధుమేహం పెరిగితే నోటిలో ఇన్ఫెక్షన్ కూడా పెరుగుతుంది. అందువల్ల ఇవి పరస్పర ఆధారితం అని గుర్తుపెట్టుకోవాలి.

మామిడి పండ్లు తిన్న వెంటనే ఇవి తీసుకుంటున్నారా..

అయితే ఆరోగ్యాన్ని రిస్క్‌లో పెడుతున్నట్టే..!



వేసవి ఆగమనంతోనే మార్కెట్‌లోకి మామిడి పండ్ల (మ్యీఅస్త్రశీవం) రాక మొదలవుతుంది. మన దేశం మామిడి పండ్లకు ఎంతో ప్రసిద్ధి. ప్రపంచంలో మరెక్కడా లభించనన్ని రకాల మామిడి పండ్లు భారత్ (xఅఒఱు) లో లభిస్తాయి. అంతేకాదు దేశంలోని మామిడిపండ్లు రకరకాల రుచుల్లో అందుబాటులో ఉంటాయి. ఈ మామిడి పండ్లను నేరుగా తినొచ్చు. జ్యూస్‌లుగా చేసుకుని తాగవచ్చు. మామిడి తాండ్ర, మామిడి కరేలా లాంటి పదార్థాలు తయారు చేసుకుని కూడా తినొచ్చు. అయితే ఈ మామిడిపండ్లు తిన్న తర్వాత ఓ ఐదు రకాల పదార్థాల జోలికి అస్సలు పోవద్దట. ఆ పదార్థాలేమిటో ఇప్పుడు చూద్దాం..

మంచి నీళ్లు : మామిడి పండ్లు తిన్న తర్వాత కొంతసేపటి వరకు మంచినీళ్లను అస్సలు తాగొద్దట. అలా చేస్తే ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందట. కడుపు నొప్పి, అసిడిటీ, కడుపు ఉబ్బరం లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదట.

పెరుగు : మామిడి పండు తినగానే పెరుగు తీసుకుంటే శరీరం డీహైడ్రేట్ అవుతుందట. అందువల్ల అలాంటి అలవాటు ఉంటే తక్షణమే మానుకోవాలట. లేదంటే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందట. అంతేగాక చర్మ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉన్నదట.

కాకరకాయ : మామిడి పండ్లు తిన్న తర్వాత కాకరకాయ తీసుకోవడం కూడా మంచిది కాదట. అలా చేయడంవల్ల వికారం, వాంతులు, శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తాయట.

కళ్లకు సంబంధించి ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే జాగ్రత్త..



చాలామంది కంటి చూపు సమస్యలు ఎదురయ్యే వరకు దాని ఆరోగ్యంపై శ్రద్ధ చూపరు. చూపు మసకబారడం, తలనొప్పి, కళ్లపై ఒత్తిడి, దృష్టిని ఒకచోట నిలపలేకపోవడం వంటి లక్షణాలు కనిపించిన తర్వాతే ఆందోళన చెందుతారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, టీవీలను ఎక్కువసేపు చూడడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. దగ్గరగా ఉన్న వస్తువులపై గంటల తరబడి దృష్టి పెట్టడం వల్ల కంటి కండరాలు నిరంతరం పనిచేయాల్సి వస్తుంది. తెరలను చూస్తున్నప్పుడు కనురెప్పలు తక్కువసార్లు మూయడం వల్ల కళ్లలో తేమ తగ్గి పొడిబారడం, అలసట కలుగుతుంది. ఈ సమస్యలను తగ్గించుకోవడానికి ప్రతి 20 నిమిషాలకు ఒకసారి, 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడాలనే 20-20-20 నియమాన్ని పాటించాలి. మధ్యమధ్యలో విరామం తీసుకోవడంతోపాటు కనురెప్పలను తరచూ మూస్తూ ఉండాలి. అయినప్పటికీ తలనొప్పి, కళ్ల చుట్టూ అసౌకర్యం, దగ్గరగా ఉన్న వస్తువులను చూడడంలో ఇబ్బందులు కొనసాగితే కంటి పరీక్ష చేయించుకోవాలి.

చూపు స్పష్టంగా ఉన్నప్పటికీ సమస్యలు..

ఫోన్‌లో సందేశాలు చదవగలుగుతున్నాం, దూరంగా ఉన్న వస్తువులను చూడగలుగుతున్నాం కదా అని కళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని భావించకూడదు. కొందరికి చూపు స్పష్టంగా ఉన్నప్పటికీ రెండు కళ్ల సమన్వయం లేదా దృష్టిని కేంద్రీకరించడంలో సమస్యలు ఉంటాయి. సమగ్ర కంటి పరీక్ష ద్వారా వీటిని గుర్తించవ చ్చు. అలాగే కళ్లద్దాల పవర్ మారినప్పుడు పాత కళ్లద్దాలను ఉపయోగించడం వల్ల చూపు మసకబారడం, తలనొప్పి, కళ్లపై ఒత్తిడి ఏర్పడుతుంది. అయితే ప్రతిసారీ తలనొప్పికి కళ్లద్దాల పవర్ కారణం కాదు. వైద్య పరీక్షలతో అసలు సమస్యను గుర్తించాలి. కళ్లలో దురద లేదా చికాకు ఉన్నప్పుడు పదేపదే రుద్దడం కూడా ప్రమాదకరం. బలంగా రుద్దడం వల్ల కంటి ఉపరితలం దెబ్బతింటుంది. ముఖ్యంగా కార్నియా పలుచబడి ఆకారం మారే కెరటోకోనస్ సమస్య ఉన్నవారికి ఇది మరింత హానికరం. కళ్లలో తరచూ దురద, పొడిబారడం ఉంటే వైద్యులను సంప్రదించాలి.

చుక్కల మందులను వాడితే..

కళ్లలో ఎర్రదనం, పొడిబారడం, చికాకు వంటి సమస్యలకు సొంతంగా కంటి చుక్కల మందులు వాడకూడదు. ముఖ్యంగా వైద్యుల సలహా లేకుండా స్టెరాయిడ్ కలిగిన మందులు ఉపయోగిస్తే కంటిలో ఒత్తిడి పెరగడం, శుక్లాలు ఏర్పడడం, కొన్ని ఇన్ఫెక్షన్లు తీవ్రం కావడం వంటి సమస్యలు వస్తాయి. కళ్లలో నొప్పి, నీరు కారడం, ఎర్రదనం లేదా చూపు మసకబారడం కొనసాగితే వైద్యులను సంప్రదించాలి. అలాగే గ్లాకోమా వంటి కొన్ని కంటి వ్యాధులు ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందుతాయి. అందువల్ల చూపులో మార్పులు కనిపించే వరకు వేచి ఉండకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. వయసు, ఆరోగ్య పరిస్థితులు, కుటుంబంలో కంటి వ్యాధుల చరిత్రను బట్టి పరీక్షల అవసరం మారుతుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు, కుటుంబంలో గ్లాకోమా చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

రోజువారీ అలవాట్లలో మార్పులు అవసరం..

కంటి చూపును కాపాడుకోవడానికి రోజువారీ అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకోవడం అవసరం. ఎక్కువసేపు తెరలను చూసేటప్పుడు విరామం తీసుకోవడం, పరికరాలను కళ్లకు అనువైన దూరంలో ఉంచుకోవడం, తగినంత నిద్రపోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం మంచిది. బయటకు వెళ్లినప్పుడు అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించే సన్‌గ్లాసెస్ ధరించాలి. కాంటాక్ట్ లెన్స్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. తరచూ కళ్లపై ఒత్తిడి, తలనొప్పి లేదా దగ్గరగా ఉన్న వస్తువులను చూడడంలో ఇబ్బందులు ఉంటే సమగ్ర పరీక్ష చేయించుకోవాలి. అవసరాన్ని బట్టి వైద్యులు ప్రత్యేక దృష్టి వ్యాయామాలను సూచిస్తారు. అకస్మాత్తుగా చూపు కోల్పోవడం, తీవ్రమైన కంటి నొప్పి, కళ్ల ముందు మెరుపులు కనిపించడం లేదా నల్లని తేలియాడే మచ్చలు అకస్మాత్తుగా పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా చూపును కాపాడుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

పడగొట్టిన ప్రజాస్వామ్యం..

తొడగొడుతోంది !



చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోడీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో..చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు తీసేస్తే..నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోడీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపిలో కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ..ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజ్‌పేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్ధతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడ్డది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోడీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఏ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోడీని అందలం ఎక్కించినందకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జిఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదల య్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నద ఇచూడాలి. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చి పోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తూ ఉండడం చూస్తున్నాం. ప్రజలు మామూలు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోడీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగనందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జిడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోడీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోడీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోడీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలాపాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోషుల్లో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటెన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో కృషి జరిగిందని చెప్పుకోవడం దారుణం. వ్యవసాయ చట్టాలను తేవడం, వదిలించుకోవడం కూడా జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలను తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వలేదు. అయినా మోడీ-అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించా లని ప్రయత్నిస్తున్నారు. అందుకే బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్మొహమాటంగా అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్దాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదా లో తొలిసారిగా మాట్లాడారు. నిజంగా గతంలో ఇలా మాట్లాడే అవకాశం ఎవరికీ లేదు. ఇప్పుడు విపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం తెచ్చుకున్నారు. అధికార కూటమితో తలపడేంతగా విపక్ష బలం పెరిగింది. రాహుల్, అఖిలేశ్ యాదవ్ల్ ప్రసంగంలో పచ్చి నిజాలు ఉన్నాయి. ప్రజలు ఆకలిబాధలు లెక్కలేయాని అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు దేశంలోని పరిస్థితులకు అద్దం పట్టింది. జిడిపి లెక్కలు, దేశం ఆర్థికంగా ఐదో స్థానంలో ఉందన్న లెక్కలు అబద్దాలని తేల్చేశారు. మొత్తంగా ప్రజాస్వామ్యం తలెత్తుకుంది. అందుకు పార్లమెంటులో సాగుతున్న ప్రసంగాలే నిదర్శనంగా చూడాలి.

డిజిటల్ అరెస్ట్‌లు..పారాహుషార్..!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు. వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

సత్వర న్యాయం.. చట్టాల లక్ష్యం కావాలి !



బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసు కోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్ర చర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనా లను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితులతో పాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి.సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది. మహిళలు, దివ్యాంగులు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు తాము నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న స్థిర, చరాస్తులనూ జప్తు చేసే అధికారం పోలీస్‌లకు ఉంటుంది. సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్షాలన్నింటినీ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన డిజి లాకర్‌లో భద్ర పరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా అన్నిపోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినందున , సాక్షాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు.



ఒకే నెలలో మూడు సినిమాలు..
కృతిశెట్టి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చేనా..?

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం. కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మరి చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.

బాలయ్యతో కొరటాల శివ భారీ ప్రాజెక్ట్..
పొలిటికల్ డ్రామాతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్!




నందమూరి బాలకృష్ణ అభిమానులకు అదిరిపోయే వార్త. టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో బాలయ్య ఓ భారీ సినిమాలో నటించబోతున్నట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు బాలకృష్ణను చూడని సరికొత్త మాస్ అవతార్‌లో చూపించేందుకు కొరటాల శివ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా పొలిటికల్ అంశాలు, పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని టాక్. ప్రస్తుతం బాలకృష్ణ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'దాదా' సినిమా పనులతో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కొరటాల శివతో చేయబోయే ప్రాజెక్ట్‌పై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే నెల మొదటి వారం నుంచి ప్రారంభం కానుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కొరటాల శివ సినిమాలంటే గుర్తొచ్చేది బలమైన కథా నేపథ్యం. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలోనూ ఒక ప్రత్యేకమైన సామాజిక, రాజకీయ నేపథ్యం కనిపిస్తుంది. కథతో పాటు ఆ ప్రాంతపు సంస్కృతి, ప్రజల జీవనశైలి, సామాజిక పరిస్థితులను కూడా తెరపై అద్భుతంగా చూపించడం ఆయన ప్రత్యేకత. ఇప్పుడు బాలకృష్ణతో తెరకెక్కించబోయే సినిమా కోసం కూడా కొరటాల ఓ విభిన్నమైన నేపథ్యాన్ని ఎంచుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో రాజకీయ అంశాలతో పాటు భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌కు ప్రాధాన్యత ఉండనుందట. బాలయ్య అభిమానులకు కావాల్సిన మాస్ ఎలిమెంట్స్‌ను కూడా పుష్కలంగా జోడించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో యాక్షన్, రాజకీయ అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాలకు కూడా కొరటాల శివ పెద్దపీట వేయనున్నట్లు టాక్. కథలో ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండటంతో పాటు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా స్క్రిప్ట్‌ను సిద్ధం చేస్తున్నారట. 'దేవర' సినిమా తర్వాత కొరటాల శివ తెరకెక్కించబోయే ప్రాజెక్ట్ కావడంతో ఈ కథపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. బాలకృష్ణ ఇమేజ్‌కు తగ్గట్టుగా కథ, పాత్రను తీర్చిదిద్దేందుకు కసరత్తులు చేస్తున్నారట. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నట్లు సమాచారం. బాలకృష్ణ మాస్ ఇమేజ్, కొరటాల శివ కథా బలం కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ అంచనాలు ఏర్పడటం ఖాయం. అయితే సినిమా టైటిల్, హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక బృందానికి సంబంధించిన వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.



ఆ చాన్స్ వస్తే బాగుంటది!

'సాధారణంగా ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి అంటే ముక్కోణపు ప్రేమకథ అనుకుంటారు. కానీ ఈ సినిమాలో ఓ యూనిక్ పాయింట్ ఉంటుంది. అదేంటో ఇప్పుడే చెప్పకూడదు. సినిమా చూసి తెలుసుకోవాల్సిందే' అని చెప్పింది శ్రీనిధి శెట్టి. ఆమె సిద్ధు జొన్నలగడ్డ సరసన ఓ నాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'తెలుసుకదా' ఈ నెల 17న విడుదలకానుంది. నీరజా కోన దర్శకురాలు. ఈ సందర్భంగా గురువారం పాత్రికేయులతో ముచ్చటించింది శ్రీనిధిశెట్టి. యాక్షన్, రక్తపాతం ఉన్న కేజీఎఫ్, హిట్-3 వంటి చిత్రాల తర్వాత ఓ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ చేయడం సరికొత్త అనుభూతి అని చెప్పింది. ఈ సినిమాలో తాను రాగ అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, తన క్యారెక్టర్‌లో కొంచెం గ్రేషేడ్స్ కనిపిస్తాయని తెలిపింది. 'ఈ సినిమాలోని కొత్త పాయింట్ ప్రతీ ఒక్కరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. లవ్, ఎమోషన్స్, కామెడీ.. ఇలా అన్ని అంశాల కలబోతగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది. సిద్ధు జొన్నలగడ్డకు సినిమాకు సంబంధించిన ప్రతి క్రాఫ్ట్‌పై అవగాహన ఉంది. ఆయన టైమింగ్ బాగుంటుంది. ఇక రాశీఖన్నా క్రమశిక్షణ కలిగిన నటి. తన ఆహారపు అలవాట్లు, వర్కవుట్స్ అన్నీ పద్ధతిగా ఉంటాయి' అని శ్రీనిధి శెట్టి పేర్కొంది. వెంకటేష్-త్రివిక్రమ్ సినిమా కథానాయికగా ఎంపికయ్యారనే వార్తలపై స్పందిస్తూ 'నిజంగా ఆ విషయం నాకు తెలియదు. ఆ సినిమా ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా.



అన్నీ ఇక్కడే నేర్చుకున్నా!

'మనస్సినక్కరే' (2003) అనే మలయాళ చిత్రం ద్వారా సినీ రంగ ప్రవేశం చేసింది అగ్ర కథానాయిక నయనతార. ఆ తర్వాత తమిళ, తెలుగు భాషల్లో అగ్ర కథానాయికగా పేరు తెచ్చుకుంది. ముఖ్యంగా 'చంద్రముఖి' 'గజిని' చిత్రాలు ఆమె కెరీర్‌ను మలుపుతిప్పాయి. ఇక అక్కడి నుంచి దక్షిణాదిలో అగ్ర నాయికగా చెలామణీ అయింది. అభిమానులు ఆమెను లేడీసూపర్‌స్టార్ అని ప్రేమగా పిలుస్తుంటారు. నయనతార ఇండస్ట్రీకి వచ్చి నేటితో 22 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఈ భామ అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ నోట్‌ను విడుదల చేసింది. 'నేను కెమెరా ముందుకొచ్చి 22ఏండ్లు గడచిపోయాయి. ఈ ప్రయాణం ఇంతదూరం సాగుతుందని అస్సలు ఊహించలేదు. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాతే వృత్తిపరంగా, వ్యక్తిగతంగా పరిణితి లభించింది. ఇక్కడే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నా. ఓ రకంగా సినీరంగం నాలో ధైర్యాన్ని నింపింది. నన్ను కొత్తగా పరిచయం చేసింది. ఈ ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన అభిమానులందరికి కృతజ్ఞతలు' అని నయనతార పేర్కొంది.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103